సాక్షి 24|7
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 21-8-2017

అవినీతికి అధికారం అండ

సీతారామపురం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహిస్తున్న ప్రొసీడింగ్ అధికారి నాసర్‌రెడ్డి తదితరులు



అనుకున్నదే జరిగింది. ముందుస్తు ప్రణాళిక ప్రకారం ప్రొసీడింగ్ అధికారి, విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు అవినీతిపరులకు అండగా నిలిచారు. రూ.కోట్ల ప్రజా ధనాన్ని బొక్కేసిన అధికారపార్టీ నాయకులకు, ఉపాధి సిబ్బందికి హాని జరగకుండా కంటికి రెప్పలా కాపాడారు. సామాజిక తనిఖీ బృందం ఉపాధి పనుల్లో భారీగా జరిగిన అవినీతికి ఆధారాలు చూపిస్తున్నా బహిరంగ చర్చా వేదిక మీద న్యాయ నిర్ణేతలు పట్టించుకోలేదు. తమ గ్రామాల్లో ఉపాధిలో జరిగిన అవినీతి గురించి చెప్పేందుకు వచ్చిన వారు ప్రొసీడింగ్ అధికారి తీరు చూసి న్యాయం జరగదని వెనుదిరిగారు. ఇదంతా సీతారామపురం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటల నుంచి ఆదివారం ఉదయం 7 గంటల వరకు నిర్వహించిన ఉపాధి హామీ పథకం బహిరంగ చర్చావేదిక వద్ద జరిగింది.

2లో

ప్రొసీడింగ్ అధికారి రికవరీకి ఆదేశించిన వివరాలు

రూ.45.10 లక్షలు ఉపాధి సిబ్బంది నుంచి	రూ.4.80 లక్షలు కూలీల నుంచి
రూ.2.92 లక్షలు లబ్ధిదారుల నుంచి	రూ.9.00 లక్షలు సప్లయిదారు నుంచి
రూ.14.76 లక్షలు ఫారెస్ట్ అధికారుల నుంచి	రూ.2.84 లక్షలు ఇరిగేషన్ శాఖ నుంచి

- ‘ఉపాధి’లో అంతులేని అక్రమాలు
- సిబ్బందికి అండగా విచారణాధికారి

పోలీసు వేధింపులు ప్రారంభం

- టార్గెట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ
- బెట్టింగ్ వ్యవహారంలో ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసుల జారీ
- 16న సిద్ధం చేసిన నోటీసులు 20వ తేదీన జారీ
- 22న నగర ఎమ్మెల్యే అనిల్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హాజరు కావాలని నోటీసులు
- గతంలో రాజకీయ నేతలకు సంబంధంలేదని ప్రకటించిన ఎస్పీ
- ప్రకటనలకు భిన్నంగా నోటీసుల జారీ
- అధికారపార్టీ ఒత్తిడితోనే నోటీసులు

జిల్లాలో అధికార పార్టీ వేధింపుల పర్వానికి తెర లేపింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం పోలీసుల ద్వారా ఒత్తిడికి గురి చేస్తోంది. బెట్టింగ్ రాకెట్‌లో పాలకపక్ష, ప్రతి పక్ష ఎమ్మెల్యేలకు ఎవరికి సంబంధం లేదని తమ విచారణలో తేలిందని ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఒకటికి మూడు పర్యాయాలు ప్రకటించారు. అయితే ఆదివారం ఉదయం నంద్యాల వెళ్లి మరీ నెల్లూరు నగర, రూరల్ ఎమ్మెల్యేలు పి.అనిల్‌కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి నోటీసులు అందజేశారు. ఈ నెల 22వ తేదీన ఎస్పీ కార్యాలయానికి హాజరై సమాచారం ఇవ్వాల్సిందిగా నోటీసులో సూచించారు. దీంతో పోలీసు చర్యపై జిల్లాలో తీవ్ర చర్చ మొదలైంది.

6లో

డాక్టర్లపై పర్‌ఫార్మెన్స్ కత్తి


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

విధులకు డుమ్మా కొట్టే, సమయపాలన పాటించని డాక్టర్లకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ), సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సీహెచ్‌సీ) పనిచేసే డాక్టర్ల పనితీరును తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. జిల్లాలోని ప్రతి ఒక్క పీహెచ్‌సీ, సీహెచ్‌సీలో పనిచేసే డాక్టర్లు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల ఆధారంగా పాయింట్లను ఇచ్చి నెలవారీ గ్రేడింగ్‌లను కేటాయించనుంది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో విధులకు సక్రమంగా హాజరుకానివారిలో ఆందోళన నెలకొంది.

2లో

చినశేష వాహనంపై వెంకయ్యస్వామి విహారం

- ఘనంగా ఆరాధనోత్సవాలు
- నేడు సూర్యప్రభ వాహన సేవ

16లో


చినశేషవాహనంపై కొలువుదీరిన వెంకయ్యస్వామి

సమస్యలు పరిష్కరించకుంటే

ప్రాజెక్టుల నిలిపివేత

■ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు



సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

ముత్తుకూరు(సర్వేపల్లి): పేదల సమస్యలు పరిష్కరించని పక్షంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్‌ల్లో పనులు నిలిపివేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు హెచ్చరించారు. ముత్తుకూరు మండలంలోని నేలటూరు దళితవాడలో ఆదివారం జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఏపీజెన్‌కో ప్రాజెక్ట్‌లో 300 ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ ఉద్యోగాలు కొనసాగిస్తూ, స్థానికులతో చప్రాసీ పనులు చేయిస్తున్నారన్నారు. థర్మల్ ప్రాజెక్ట్‌ల కాలుష్యం వల్ల పచ్చదనం మాడిపోయిందన్నారు. పంటలు దెబ్బతిన్నాయన్నారు. బతకడమే కష్టమైపోయిందని తెలిపారు. పబ్లిక్ హియరింగ్‌లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు కనుక ఎన్‌సీసీ, టీపీసీఐఎల్, జెన్‌కో ప్రాజెక్ట్‌ల్లో పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఇందుకోసం సెప్టెంబర్లో ప్రాజెక్ట్‌ల ప్రభావిత గ్రామాల్లో 10 రోజులు పాదయాత్ర చేస్తామన్నారు. అప్పటిలోపు సమస్యలు పరిష్కరించకుంటే జెన్‌కో ప్రాజెక్ట్ మూసివేసేందుకు తేదీ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్ట్‌లపై ఆందోళనలు చేయనీయకుండా కొంత మందిని ప్రలోభాలకు గురిచేయడం విచారకరమన్నారు. పేదలు ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు.

నాలుగు రెట్ల పరిహారం ఇవ్వాలి

నేలటూరు గ్రామంతో పాటు దళితవాడను కూడా ఒకేసారి తరలించాలని మధు డిమాండ్ చేశారు. గుండ్లపాళెంలోనే పునరావాసం కల్పించాలన్నారు. తరలించే ముందు 2013 పార్లమెంట్ చట్టం ప్రకారం ఇళ్లు, భూములు, చెట్లకు నాలుగు రెట్ల పరిహారం ఇవ్వాలన్నారు. ఈ సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, నాయకులు గోగుల శ్రీనివాసులు, గడ్డం అంకయ్య, పెడకాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

అవినీతికి అధికారం అండ

ఉదయగిరి/సీతారామపురం:

సీతారామపురం మండలంలో 2016 మార్చి నుంచి 2017 జూన్ వరకు జరిగిన రూ.16.77కోట్ల ఉపాధి పనులకు సంబంధించి జూలై 28 నుంచి ఆగస్టు 18 వరకు సోషల్ ఆడిట్ బృందం క్షేత్రస్థాయిలో పనులు తనిఖీ చేసి అందులో లోపాలు, అవినీతిని గుర్తించి చర్చావేదక వద్ద తమ నివేదికలు చదివి వినిపించారు. వీరు తమ క్షేత్ర పరిశీలనలో రూ.9.84కోట్లు అవినీతి జరిగినట్లు గుర్తించారు. ఇందులో యంత్రాలతో పనులు చేసి బినామీ మస్టర్లు వేసి నేతలు, సిబ్బంది రూ.కోట్లు దిగమింగారు. పనులు చేయకుండానే పెద్ద మొత్తంలో దోచేసిన వైనం గురించి వేదిక ముందుంచారు. నాయకులు, ఉపాధి సిబ్బంది, సామగ్రి సప్లయర్లు ఏ విధంగా ఉపాధి నిధులు కాజేశారో సవివరంగా తెలియజేశారు. అయినా దీంతో మాకు పని ఏముంది, న్యాయ నిర్ణేతను తాను అయినందున తాను చెప్పింది వేదం అన్నట్లుగా ప్రొసీడింగ్ అధికారి నాసర్‌రెడ్డి వ్యవహరించారు. రూ.కోట్లలో జరిగిన అవినీతిని భారీగా తగ్గించి రూ.87 లక్షలకు కుదించారు. ఉపాధి సిబ్బందికి, నాయకులతో కుదిరిన ఒప్పందం మేరకు, బహిరంగ వేదిక వద్ద ముందే చెప్పిన విధంగా జరిగిన అవినీతితో నిమిత్తం లేకుండా పది శాతం మాత్రమే రికవరీకి ఆదేశాలిచ్చారు.

ఊపిరి పీల్చుకున్న తెలుగు తమ్ముళ్లు, సిబ్బంది

మండలంలో భారీగా జరిగిన అవినీతి ఎక్కడ బయటపడి పరువు పోతుందో అనే ఆందోళనతో ఉన్న తెలుగు తమ్ముళ్లు ప్రొసీడింగ్ అధికారి సహకారంతో ఊపిరి పీల్చుకున్నారు. సస్పెన్షన్లు తప్పవని కంగారుగా ఉన్న ఉపాధి సిబ్బందిపై కూడా సదరు అధికారి ప్రేమ చూపడంతో చిన్న చర్యలు కూడా లేకపోవడంతో ఎగిరి గంతులు వేస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే అధికార పార్టీ ముఖ్య నేతలు పసుపు కుంభకోణంలో చిక్కి క్రిమినల్ కేసులు నమోదు కావడంతో పార్టీ ప్రతిష్ట, ఎమ్మెల్యే పరువు పోయింది. ఇదే తరుణంలో ఉపాధి అవినీతి బయటపడితే ప్రజల వద్ద మరింత పలచనవుతామని కంగారుపడ్డారు. దీంతో సదరు నాయకులు చర్చావేదికకు వచ్చిన అధికారులను లోబరుచుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు చేసిన మేలుకు ప్రతిఫలంగా రూ.లక్షల్లో ముడుపులు ముట్టాయనే ప్రచారం సాగుతోంది.

అధికారుల తీరుపై విస్మయం

అవినీతికి పాల్పడిన అధికారులు, సిబ్బంది అంతు తేల్చే కలెక్టర్ ఉన్నప్పటికీ పక్కాగా జరిగిన అవినీతిని కప్పిపుచ్చిన అధికారుల తీరుపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిజాయితీ అధికారులతో విచారణ చేయిస్తే అవినీతిపరుల భరతం పట్టే అవకాశం ఉంది.

ఇదేమీ తీరు

మండలంలో 15 నెలలకు సంబంధించి రూ.16.77 కోట్ల ఉపాధి పనులు నిర్వహించారు. వాటిలో మెటీరియల్ పనులు రూ.7 కోట్లు, కూలీల పనులు రూ.9.75 కోట్లు జరిగాయి. జిల్లాలోనే ఎక్కువ పనులు, అవినీతి జరిగే మండలం సీతారామపురం అనే విషయం జిల్లా అధికారులకు బాగా తెలుసు. అయితే ఈ మండలంలో జరుగుతున్న అవినీతిపై మీడియా, పత్రికలు పెద్దగా ఫోకస్ చేయకపోవడంతో వాస్తవాలు వెలుగులోకి రావడం లేదు. దీంతో జిల్లా అధికారులు కూడా పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇదే ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు, ఉపాధి సిబ్బందికి, రాజకీయ నాయకులకు వరంగా మారింది. దీంతో ఇష్టారాజ్యంగా ప్రజా ధనాన్ని మింగేస్తున్నారు. ఈ పరిణామం భవిష్యత్తులో అక్రమార్కులు మరింత అవినీతికి పాల్పడేందుకు ఆస్కారం కల్పిస్తోంది. చర్చా వేదికలో ప్రొసీడింగ్ అధికారి రికవరీకి ఆదేశించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధి సిబ్బంది నుంచి రూ.45.10 లక్షలు, కూలీల నుంచి రూ.4.80 లక్షలు, లబ్ధిదారుల నుంచి రూ.2.92 లక్షలు, సప్లయిదారు నుంచి రూ.9 లక్షలు, ఫారెస్ట్ అధికారులు నుంచి రూ.14.76 లక్షలు, ఇరిగేషన్ శాఖ నుంచి రూ.2.84 లక్షలు రికవరీకి ఆదేశించారు. అదేవిధంగా వివిధ పంచాయతీల్లో 42 పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు, రెండు పనులు ఏపీడీకి పరిశీలనకు ఇచ్చారు.

డాక్టర్లపై పర్‌ఫార్మెన్స్ కత్తి

- ప్రతి నెలా వైద్యులకు గ్రేడింగ్‌లు
- ఈ నెల నుంచే వర్తింపు..ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు (సీహెచ్‌సీ)	-14
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీలు)	-74
సబ్‌సెంటర్లు	-477
పనిచేస్తున్న వైద్యులు మొత్తం	-164 మంది

నెల్లూరు (బారకాసు) : ప్రజలకు పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో అందుతున్న వైద్య సేవల ఆధారంగా డాక్టర్లకు గ్రేడింగ్ ఇవ్వనున్నారు. గ్రేడింగ్ ఆధారంగా డాక్టర్ల పనితీరు (కీ-పర్‌ఫార్మెన్స్ ఇండికేటర్)ను మదింపు చేయనున్నారు. ఈ నెల నుంచి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి పీహెచ్‌సీ పరిధిలోని వైద్యాధికారి నెలలో ఎన్ని ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శిం చారు? ఎంత మంది అవుట్ పేషెంట్లు (ఓపీ)ను చూశా రు? హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్ని ఎన్ని గుర్తించారు? వారికి అందించిన వైద్య సేవలేమిటి? సామాజిక వ్యాధుల నిర్మూలనకు తీసుకున్న చర్యలు, ఇమ్యునైజేషన్ కార్యక్రమాల అమలు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు, ఎన్టీఆర్ బేబీ కిట్, జననీ సురక్షణ యోజన పారితోషికం, నెలలో విధులకు ఎన్ని రోజులు హాజరయ్యారు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారా? వంటి అంశాల ఆధారంగా వైద్యాధికారులకు గ్రేడింగ్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో కొన్ని అంశాలకు 5 మార్కులు, మరికొన్నింటికి 2.5 మార్కులు కేటాయిస్తారు. వంద మార్కులకు వైద్యాధికారుల పనితీరుని ప్రతినెలా మదింపు చేసి జిల్లా స్థాయిలో గ్రేడింగ్‌లను కేటాయిస్తారు. నెలలో ఒక్కో వైద్యాధికారి కనీసం 2,500 మంది అవుట్ పేషంట్లను చూడాలని లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాలతో వీరి పనితీరును అంచనా వేశారు. ఇది ప్రతి నెలా ఉంటుందని ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రతి నెలా 10వ తేదీ ఈ వివరాలతో కూడిన నమూనాలను పూర్తి చేసి పీహెచ్‌సీలోని వైద్యాధికారులు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయానికి పంపాల్సి ఉంటుంది. పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్ట్ వైద్యాధికారులు ప్రతి ఒక్కరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.

ప్రోత్సాహకాలు

విధుల్లో మంచి పనితీరు కనబరిచే వైద్యాధికారులకు గ్రేడ్ల ఆధారంగా ప్రోత్సాహకాలను అందించనున్నట్లు ప్రభుత్వ ఆదేశాల్లో పేర్కొంది. మంచి మార్కులు వచ్చినవారికి నగదు రివార్డులను సైతం ఇవ్వనున్నారు. ఈ పోటీల్లో ప్రతి వైద్యాధికారీ పాల్గొని తీరాల్సిందే. చాలా వరకు పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో వైద్యాధికారులు అందుబాటులో ఉండటం లేదని, సమయపాలన పాటించలేదనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో గ్రేడింగ్ విధానం వైద్యుల్లో జవాబుదారితనం పెంచనుంది.

జెన్‌కోలో 650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

ముత్తుకూరు(సర్వేపల్లి): నేలటూరులోని దామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో ప్రాజెక్ట్‌లో ఒకటో యూనిట్ కింద ఆదివారం 650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని ప్రాజెక్ట్ ఇంజినీర్లు తెలిపారు. రాష్ట్రంలో డిమాండ్ లేనందున రెండో యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి చేపట్టలేదన్నారు. ఈ యూనిట్‌లో బుధవారం నుంచి ఉత్పత్తి చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం బొగ్గు నిల్వలు 50 వేల టన్నులున్నాయని తెలిపారు. మరో 55 వేల టన్నుల బొగ్గు లోడుతో కృష్ణపట్నంపోర్టులో ఓ నౌక లంగరు వేసిందని తెలిపారు. ఈ నౌక నుంచి సోమవారం సాయంత్రం బొగ్గు రవాణా జరుగుతుందని పేర్కొన్నారు.

పెళ్లైన నాలుగు నెలలకే..

- హైదరాబాద్‌లో వివాహిత అనుమానాస్పద మృతి
- ఉరేసుకుందని కుటుంబ సభ్యులకు..
- గుండెపోటుతో చనిపోయిందని అంబులెన్స్ డ్రైవర్‌కు చెప్పిన భర్త
- గుట్టుచప్పుడు కాకుండా నెల్లూరు తీసుకువచ్చిన వైనం
- భర్తే చంపేశాడంటున్న మృతురాలి కుటుంబసభ్యులు


శాంతి మృతదేహం


విలపిస్తున్న శాంతి తల్లి గోవిందమ్మ


మహేష్, శాంతి వివాహ ఫొటో (ఫైల్)

నెల్లూరు సిటీ: బ్యాంకులో ఉద్యోగం.. మంచి వ్యక్తి.. బిడ్డను బాగా చూసుకుంటాడని తల్లిదండ్రులు పెళ్లి చేసి పంపించిన నాలుగు నెలలకే వివాహితకు నూరేళ్లు నిండాయి. ఏం జరిగిందే ఏమో తెలియదు హైదరాబాద్‌లో శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. భార్య మృతదేహాన్ని భర్త గుట్టుచప్పుడు కాకుండా అంబులెన్స్‌లో నెల్లూరుకు తరలించడం.. భార్య కుటుంబ సభ్యులకు ఉరేసుకుని చనిపోయిందని..అంబులెన్స్ డ్రైవర్‌కు గుండెపోటుతో చనిపోయిందని చెప్పడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరులోని అయ్యప్పగుడి సమీపంలోని విక్రమనగర్‌కు చెందిన బత్తల కృష్ణయ్య, వెంకమ్మ దంపతుల కుమారుడు బత్తల మహేష్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. గతంలో వివాహం కాగా భార్యతో విభేదాలు తలెత్తడంతో విడాకులు తీసుకున్నాడు. బుచ్చిరెడ్డిపాళెం, అనంతనారాయణపురానికి చెందిన వల్లెపు కల్లింగయ్య, గోవిందమ్మ దంపతుల కుమార్తె శాంతి(25)ని రెండో వివాహం చేసుకున్నాడు. శాంతి తల్లిదండ్రులు ఇద్దరు పక్షవాతంతో మంచానికి పరిమితమవడంతో అన్న బీమరాజు దగ్గరుండి చెల్లిలి వివాహం చేశారు.

పెళ్లైన నాటి నుంచే నరకం

మహేష్ పెళ్లైన తరువాత హైదరాబాద్‌లోని చింతల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌ను అద్దెకు తీసుకుని కాపురం పెట్టాడు. అప్పట్నుంచే భార్యను మానసికంగా హింసించడం మొదలుపెట్టాడు. కనీసం తిండి కూడా పెట్టకపోవడంతో అపార్ట్‌మెంట్‌లోని వారే ఆహారాన్ని అందించేవారు. తల్లిదండ్రులకు చెబితే ఇంట్లో నుంచి తరిమేస్తానని బెదిరించడంతో నాలుగు నెల పాటు నరకయాతన అనుభవించిందని మృతురాలి కుటుంబసభ్యులు తెలిపారు.

గుట్టుచప్పుడుగా మృతదేహం తరలింపు

హైదరాబాద్ నుంచి బత్తల మహేష్ శనివారం శాంతి కుటుంబసభ్యులకు ఫోన్ చేశాడు. శాంతి ఇంట్లో ఉరేసుకుని చనిపోయిందని చెప్పాడు. శాంతి కుటుంబసభ్యులు వెళ్లేందుకు సిద్ధమవుతుండగానే తానే మృతదేహాన్ని తీసుకువస్తున్నానని తెలిపాడు. అంబులెన్స్ డ్రైవర్‌కు గుండెపోటుతో చనిపోయిందని చెప్పి గుట్టుచప్పుడు కాకుండా ఆదివారం అర్ధరాత్రి 2 గంటలకు నెల్లూరులోని విక్రమనగర్‌కు మృతదేహాన్ని తీసుకువచ్చాడు. శాంతి మృతదేహంపై రక్తపు మరకలు ఉండడంతో కుటుంబసభ్యులు, బంధువులకు అనుమానం కలిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవగా మహేష్ చల్లగా జారుకున్నాడు. దీంతో కోపోద్రిక్తులైన శాంతి కుటుంబ సభ్యులు మహేష్ ఇంటిపై దాడి చేశారు. అనంతరం తమ బిడ్డను భర్త చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. కేసును హైదరాబాద్‌కు బదిలీ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి


రైలు పట్టాలపై చార్లెస్ మృతదేహం

కావలిరూరల్: బహిర్భూమికి వెళ్లేందుకు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బోగోలు మండలం బిట్రగుంట వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలు.. బోగోలు మండలం బిట్రగుంటకు చెందిన చార్లెస్ (55) ఉదయం బహిర్భూమికి వెళ్లేందుకు రైలు పట్టాలు దాటుతున్నాడు. ఈ క్రమంలో ఒంగోలు వైపు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని కావలి ఏరియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. చార్లెస్ మృతితో భార్య గొస్‌మేరి కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు


ప్రమాదంలో గాయపడ్డ శ్రీనివాసులు

చిల్లకూరు: ఆటో ఢీకొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని బూదనం సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు..నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాళేనికి చెందిన బల్లి శ్రీనివాసులు బూదనంలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. అనంతరం గూడూరు వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న సమయంలో ఆటో వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పసల చిరంజీవి అనే వ్యక్తి స్వర్ణ టోల్‌ప్లాజా అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడ్ని గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.

మద్యం తీసుకురాలేదని స్నేహితుడిపై దాడి

నెల్లూరు సిటీ: మద్యం తీసుకురాలేదని ఓ వ్యక్తి స్నేహితుడిపై కర్రతో దాడి చేసిన ఘటన ఎన్టీఆర్ నగర్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... నగరంలోని ఎన్టీఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్న కురకల ప్రసాద్, కోలమూడి నాగేశ్వరరావు స్నేహితులు. శనివారం రాత్రి ఇరువురు కలిసి ఎన్టీఆర్‌నగర్‌లోని చెరుకుతోటలో మద్యం సేవించారు. మద్యం అయిపోవడంతో ప్రసాద్‌ను తీసుకురావాలని నాగేశ్వరరావు సూచించాడు. ప్రసాద్ నిరాకరించడంతో కోపోద్రిక్తుడైన నాగేశ్వరరావు పక్కనే ఉన్న కర్రతో తీవ్రంగా కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. ప్రసాద్ ఫిర్యాదు మేరకు ఆరో నగర పోలీసులు నాగేశ్వరరావుపై కేసు నమోదు చేశారు.

గోదాములో భారీ అగ్ని ప్రమాదం

- విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఎగిసిన మంటలు
- అగ్నికి ఆహుతైన చాక్లెట్స్, చిప్స్ ప్యాకెట్లు రూ.లక్ష మేర ఆస్తి నష్టం


దట్టమైన పొగ వ్యాపించడంతో గుమికూడిన జనం

గూడూరు: పట్టణంలోని హైస్కూల్ రోడ్డులోని చాక్లెట్స్, చిప్స్ ప్యాకెట్లను నిల్వ చేసే గోదాములో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాలు.. హైస్కూల్ రోడ్డులోని పాత శివాలి చానల్ ఉన్న భవనంలోని కింద గదులను వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ అనే వ్యాపారులు అద్దెకు తీసుకుని కురుకురే, చాక్లెట్‌లతో పాటు ఇతర తినుబండారాలను నిల్వ చేస్తున్నారు. విద్యుత్ వైర్ల షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగి చిప్స్ ప్యాకెట్లను అంటుకున్నాయి. భవనంలో నుంచి పొగలు వస్తుండడాన్ని స్థానికులు గమనించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు వ్యాపారులు చెబుతుండగా, అగ్నిమాపక సిబ్బంది సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లిందని తెలిపారు.

దాడి కేసులో వీఆర్‌ఏకు రిమాండ్

వరికుంటపాడు: మండలంలోని వేంపాడు సర్పంచ్ జీ ఆదిలక్ష్మమ్మ భర్త మల్లికార్జున్‌పై దాడి చేసిన కేసులో వీఆర్‌ఏ బీ ప్రసాద్‌ను ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై ముత్యాలరావు తెలిపారు. వివరాలు..భోగ్యంవారిపల్లెకు చెందిన ప్రసాద్ దుత్తలూరు మండలం తిమ్మాపురం వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం మల్లికార్జున తిమ్మారెడ్డిపల్లెలో బ్రాందీషాపు వద్ద నిల్చుని ఉండగా, వీఆర్‌ఏ కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించాడు. హెల్మెట్ ఉండడంతో మల్లికార్జున తప్పించుకున్నాడు. తిరిగి మళ్లీ దాడి చేసేందుకు ప్రయత్నించగా, అక్కడున్న పలువురు అడ్డుకున్నారు. పాత కక్షల నేపథ్యంలో తనపై వీఆర్‌ఏ కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించాడని మల్లికార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం పోలీసులు ప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ ఎదుట హాజరుపరచగా ఈ నెల 31వరకు రిమాండ్ విధించారు.

20 మద్యం దుకాణాలపై కేసులు

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు

నెల్లూరు సిటీ: జిల్లా వ్యాప్తంగా 20 మద్యం దుకాణాలలలపై కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక బృందాలు ఆదివారం దాడులు నిర్వహించాయి. నెల్లూరు ఒకటో స్టేషన్ పరిధిలో 9 కేసులు, రెండో నగర పరిధిలో 3, సూళ్లూరుపేటలో 3, కావలి, ఇందుకూరుపేట, రాపూరు, గూడూరు, వాకాడు ప్రాంతాల్లోని ఒక్కో మద్యం దుకాణంపై కేసులు నమోదు చేశారు. అలాగే నెల్లూరు రెండో స్టేషన్ పరిధిలో రెండు, బుచ్చిరెడ్డిపాళెంలో రెండు, ఇందుకూరుపేటలో ఒక బెల్టుదుకాణంపై దాడులు చేసి కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సోమవారం కూడా దాడులు కొనసాగిస్తామని తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ

- నెల్లూరులో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ అందుబాటులోకి
- ఇతర జిల్లాల్లోనూ ప్రవేశపెట్టేందుకు చర్యలు
- గుంటూరు రేంజ్ డీఐజీ కేవీవీ గోపాల్‌రావు


సమావేశానికి హాజరైన డీఎస్పీలు, సీఐలు


మాట్లాడుతున్న డీఐజీ గోపాల్‌రావు

నెల్లూరు సిటీ: సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను నియంత్రించవచ్చని గుంటూరు రేంజ్ డీఐజీ కేవీవీ గోపాల్‌రావు పేర్కొన్నారు. డీఐజీగా తొలిసారిగా జిల్లాకు వచ్చిన ఆయన నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా పోలీసు అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎవరైనా నేరాలు చేయాలంటే భయపడే విధంగా పోలీసులు వ్యవహరించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ఆరా తీశారు. ఎర్రచందనం, ఇసుక అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్‌పై చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ భయపడకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సీసీ కెమారాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో ఎస్పీ రామకృష్ణ చర్యలు అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 205 మంది బెట్టింగ్ రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రూ.50లక్షలు నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పోలీసులు బెట్టింగ్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల్లూరుతో పాటు మిగిలిన జిల్లాల్లోనూ క్రికెట్ బెట్టింగ్‌లు అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్యాంబ్లింగ్, బెట్టింగ్‌లకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. లేకపోతే జీవితాలు నాశనమవుతాయన్నారు. ఎక్కడైనా ఇలాంటి వ్యవహారాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం కమాండ్ కంట్రోల్, క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు. ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అడిషనల్ ఎస్పీ శరత్‌బాబు, డీఎస్పీలు, సీఐ పాల్గొన్నారు.

హైఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

మనుబోలు: హైఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన కోదండరామపురం దేవాంగుల కాలనీలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే క్రమంలో శనివారం రాత్రి సరఫరా నిలిపివేశారు. ఆ తరువాత సరఫరాను పునరుద్ధరించగా హైఓల్టేజీ రావడంతో పలు ఇళ్లలో గృహోపకరణాలు కాలిపోయాయి. టీవీలు, మోటార్లు, మిక్సీలు, ఫ్యాన్‌లు, బల్బులు కాలిపోయాయి. సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు వినియోగదారులు తెలిపారు.

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

విద్యతో వృద్ధిలోకి రావాలి

• సాయికృష్ణ యాచేంద్ర

నెల్లూరు(బృందావనం): విద్యతో ప్రతి విద్యార్థి వృద్ధిలోకి రావాలని ప్రముఖ సాహితీవేత్త, వెంకటగిరి రాజవంశీయుడు వీబీఆర్ సాయికృష్ణయాచేంద్ర అన్నారు. పదో తరగతి నుంచి వివిధ వృత్తివిద్య కోర్సులను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ చూపుతున్న వెలమ విద్యార్థులకు ఆదివారం సాయంత్రం దర్గామిట్ట పోలీస్‌కాలనీలోని శ్రీచాగణం భాస్కరరావు వెలమసంఘం భవనంలో స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహకాలందిస్తున్న వెలమసంఘం నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడు పెనుబల్లి సీతారామయ్యనాయుడు మాట్లాడుతూ జిల్లాలో వివిధ



విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందజేస్తున్న సాయికృష్ణయాచేంద్ర

తరగతులు, కోర్సులు అభ్యసించే ప్రతిభకలిగిన 70మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ.5లక్షల స్కాలర్‌షిప్‌లను అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం కార్యదర్శి రామయ్యనాయుడు, నాయకులు హనుమంతరావు, శ్రీనివాసులునాయుడు, డాక్టర్ వేణుగోపాల్, సుధాకర్‌రావు, డాక్టర్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జోరున వర్షాలు

నెల్లూరు(అర్బన్): వాయువ్య బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నైరుతి రుతుపవనాల్లో వేగం పుంజుకుంది. జిల్లాలో ఆదివారం రాత్రి పలు మండలాల్లో వర్షాలు కురిశాయి. ప్రధానంగా తడ, గూడూరు, వెంకటాచలం. నెల్లూరు, కోవూరు, బుచ్చి తదితర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ వర్షాలు మెట్ట పంటలకు ప్రాణం పోస్తాయని, నిమ్మ, బత్తాయిలాంటి పండ్లతోటలకు ఎంతో మేలు చేస్తాయని, పశుగ్రాస కొరత తీరుతుందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. చెప్పుకోదగ్గ భారీవర్షాలు ఇప్పటి వరకు జిల్లాలో నమోదు కాకపోవడంతో ఖరీఫ్‌లో పంటల సాగు అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పుడైనా భారీ వర్షాలు కురిస్తే పంటలు సాగు చేసుకునేందుకు అవకాశముంటుందని రైతులు ఆశిస్తున్నారు.

నగరంలో రొచ్చు... రొచ్చు

నెల్లూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ పేరుతో ప్రతి వీధిలో రోడ్లను తవ్వేస్తున్నారు. నిబంధనల ప్రకారం వీటిని ఎప్పటికప్పుడు పూడ్చి రోడ్లు సరిచేయాల్సి ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. దీంతో తీసిన గోతులు సరిగా పూడ్చకపోవడంతో నగరమంతా రొచ్చు, రొచ్చుగా మారిపోయింది. కొన్ని చోట్ల వీధులు చెరువులను తలపిస్తున్నాయి. బీవీ నగర్, బుజబుజనెల్లూరు, గాంధీనగర్, మన్సూర్‌నగర్, బాలాజీనగర్, హరనాథపురం, రామ్మూర్తినగర్, ఉమ్మారెడ్డి గుంట తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నీరు నిలబడుతోంది. వర్షాకాలాన్నీ



భక్తవత్సలనగర్ ప్రధాన రహదారిలో నిలిచిన నీరు

దృష్టిలో ఉంచుకుని భూగర్భ డ్రైనేజీ కోసం తీసిన గోతులకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

భారీ వర్ష సూచన
- సగటు వర్షపాతం 13.2 మి.మీ.

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. జిల్లాలో శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం 8 గంటల వరకు కురిసిన సరాసరి వర్షపాతం 13.2 మి.మీ.గా నమోదైంది. అత్యధికంగా తడలో 59.6 మి.మీ.వర్షపాతం కురిసింది. నెల్లూరు నగరంలో 19.2 మి.మీ. నమోదయింది. అత్యల్పంగా అనంతసాగరం మండలంలో 5.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో రైతులు వర్షాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 35.3°/ కనిష్టం: 24.6°

నేడు
బలమైన గాలులు వీచే అవకాశం.
ఉదయం వేడిగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది
గరిష్టం: 32 సీ, కనిష్టం: 25 సీ

మంగళవారం
ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 34 సీ, కనిష్టం: 27 సీ.

బుధవారం
ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం వేడిగా ఉంటుంది.
గరిష్టం: 34 సీ, కనిష్టం: 27 సీ

సోమశిలలో 6.536 టీఎంసీల నీరు నిల్వ

సోమశిల: సోమశిల జలాశయంలో ఆదివారానికి 6.536 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు 350 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నారు. జలాశయంలో 81.456 మీటర్ల నీటిమట్టం నమోదైంది. జలాశయ ప్రాంతంలో 53.1 మి.మీ. వర్షపాతం నమోదైంది. సగటున 20 క్యూసెక్కుల నీరు ఆవిరవుతోంది.

కండలేరులో 3.712 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారానికి 3.712 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 265, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

మైనార్టీ కార్పొరేషన్ ఈడీగా నారాయణ



నెల్లూరు(సెంట్రల్): మైనార్టీ కార్పొరేషన్ ఈడీగా కె.నారాయణను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం ఉదయం ఈడీగా నారాయణ నగరంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఈడీ పర్వీన్ బదిలీపై వెళ్లారు.

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.3,010
22 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,787
వెండి కిలో రూ.40,300
వెండి గ్రాము రిటైల్ ధర రూ.42.20

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	* 94
లేయర్	* 82
బ్రాయిలర్ చికెన్	*154
స్కిన్‌లెస్ చికెన్	* 180
లేయర్ చికెన్	* 140

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	1000	2500	600
గూడూరు	600-800	900-1400	300-600

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
28.2°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2



హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

నాణ్యత..ఇంత!

- నాసిరకంగా డ్రైనేజీ కాలువల పనులు
- కాలువలు తవ్వి పుడ్చటం లేదు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నెల్లూరు (పొగతోట) : నెల్లూరు నగరంలో డ్రైనేజీ కాలువల పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. సంబంధిత పనులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. డ్రైనేజీ కాలువల పనుల నాణ్యత చూస్తే నేతి బీరకాయ చందానా జరుగుతున్నాయి. కాంట్రాక్టర్లు పనులు నాసిరకంగా చేస్తున్నారని అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లే ఫిర్యాదులు చేస్తున్నారంటే ఇక్కడి పనుల నాణ్యతను అర్థం కావచ్చు. కార్పొరేషన్ అధికారులు కమిషన్లు తీసుకుని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ అధికారులు పని విలువలో 10 నుంచి 15 శాతం కమిషన్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నాణ్యత లేకుండా పనులు చేస్తున్నా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటనలు చేస్తున్నారనే కానీ.. ఇంత వరకు ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అధికారులు కాసులకు కక్కుర్తి పడుతుంటే.. కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేసుకుంటూ పోతున్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 54 డివిజన్లు ఉన్నాయి. రూ,1,100 కోట్లతో అండర్ డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల ఏర్పాట్ల పనులు జరుగుతున్నాయి. రూ.16 ఓపెన్ కోట్లతో డ్రైనేజీ పనులు చేపట్టారు. ఏసీనగర్, బాలజీనగర్, బీవీనగర్ తదితర ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయి. కోట్ల రూపాయల పనులకు అనుమతులు ఇచ్చారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేస్తున్నారు. నాసిరకంగా కాలువల పనులు చేసి అవి బయట పడకుండా పైపై పూతలు పూస్తున్నారు. పది కాలల పాటు లక్షణంగా ఉండాల్సిన నిర్మాణాలు నాలుగు రోజులకు పగుళ్లు బయటపడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మురుగునీరు ప్రవహిస్తే వాటి పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో తూతూ మంత్రంగా పనులు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై పనులు నాసిరకంగా చేస్తు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వాస్తవంగా కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు సమక్షంలో నిర్మాణ పనులు చేపట్టాలి. అనుమతి తీసుకుని పనులు ప్రారంభించి పూర్తి చేస్తున్నారు. స్థానిక నాయకులు, ప్రజలు పనులు నాసిరకంగా ఉన్నాయని ప్రశ్నిస్తే కొన్ని రోజులు పనులు నిలిపివేస్తున్నారు. వారం, పది రోజుల తర్వాత పనులు యథావిధంగా నాసిరకంగా చేస్తున్నారు. ఏసీనగర్, బాలజీనగర్, మినీబైపాస్, బీవీనగర్ ప్రాంతాల్లో చేసిన కాలువ పనులు నాసిరకంగా ఉన్నాయని ఇప్పటికే ఫిర్యాదులు అందాయి.



మినీబైపాస్‌లో పూర్తి చేసిన డ్రైనేజీ కాలువలకు పగుల్లు ఇచ్చిన దృశ్యం



శ్రీనగర్ కాలనీలో కాలువలు తవ్వి పూర్తిగా పూడ్చని దృశ్యం

అండర్ డ్రైనేజీ పనులతో ప్రజలకు ఇక్కట్లు

నగరంలో అండర్ డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. సుమారు రూ.1100 కోట్లతో పనులు చేపట్టారు. ప్రస్తుతానికి 48 శాతం పనులు పూర్తయ్యాయి. అండర్ డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల ఏర్పాటు పనుల వల్ల రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. పనుల కోసం తవ్విన గుంతలు పూర్తిస్థాయిలో పుడ్చటం లేదు. వర్షం పడితే రోడ్లు చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లు బురదమయం కావడంతో వాహనాల్లో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయంపై అనేక పర్యాయాలు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రాంతంలో పనులు పూర్తి చేసి మరోక ప్రాంతాల్లో చేపట్టకుండా అసంపూర్తిగా వదిలి వేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇంటి ముందు కాలువలు తీసి రోజుల తరబడి పనులు చేయకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువల్లో పైపులు వేసి వాటిని సక్రమంగా పుడ్చటం లేదు. దాని వల్ల మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు తవ్వుకుంటూ పోతున్నారు. పనులు చేయడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకుండా పనులు చేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

స్నేహ భావంతో మెలగాలి



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

నెల్లూరు (టౌన్) : సీనియర్లు, జూనియర్లు అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ స్నేహ భావంతో మెలగాలని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల మేనేజింగ్ సెక్రటరీ వినయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్‌ఈ విభాగం ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులను సీనియర్లు స్వాగతించాలన్నారు. కళాశాలలో ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటూ చదువులో రాణించాలని సూచించారు. ర్యాగింగ్‌కు ఎవరూ పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాలలో యాంటీ ర్యాంగింగ్ కమిటీని నియమించామని చెప్పారు. అనంతం విద్యార్థులు డ్యాన్స్, మిమిక్రీ, మోనో యాక్షన్ పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఏవీ ప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఏఆర్ హెచ్‌సీలకు పదోన్నతి కల్పించండి

- డీఐజీ కేవీవీ గోపాల్‌రావుకు జిల్లా పోలీసు సంఘ వినతి

నెల్లూరు సిటీ : జిల్లాలోని ఏఆర్‌హెచ్‌సీల్లో ఎనిమిది మంది ఆర్‌ఎస్సైలుగా పదోన్నతికి సంబంధించి ఫైల్ పెండింగ్‌లో ఉందని, పరిశీలించగలరని జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్‌రావు కోరారు. నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం సమీక్ష సమావేశంలో పాల్గొన్న డీఐజీ కేవీవీ గోపాల్‌రావును సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఎస్సైలు పదవీ విరమణకు దగ్గరగా ఉన్న వారికి సొంత జిల్లా నెల్లూరును అలాట్‌మెంట్ చేయాలని కోరారు. ఈ రెండు అంశాలపై స్పందించిన గోపాల్‌రావు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు తురకా శ్రీనివాసులు, పెంచలప్రసాద్, వరప్రసాద్ పాల్గొన్నారు.



డీఐజీ గోపాల్‌రావుతో మాట్లాడుతున్న ప్రసాద్‌రావు

మరికొన్ని జోన్ వార్తలు 12లో

రెవెన్యూలో అవినీతిని ఉపేక్షించేదిలేదు

నెల్లూరు (పొగతోట) : కార్పొరేషన్ రెవెన్యూ విభాగంలో అవినీతిని ఉపేక్షించేది లేదని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూలో జరిగిన అవకతవకలపై కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టమని కమిషనర్‌ను ఆదేశించామన్నారు. అక్రమాలకు పాలపడిన ఉద్యోగులు ఎవరైనా సరే శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. కార్పొరేషన్‌లో అన్ని విభాగాల్లో ప్రత్యేక దర్యాప్తు జరిపించి అవినీతి వ్యవహారాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిధుల దుర్వినియోగంపై నిజానిజాలు వెలికితీసి ఉద్యోగుల భరతం పడతామని హెచ్చరించారు.

వైఖానస సంక్షేమ సంఘం ఫోన్ డైరక్టరీ ఆవిష్కరణ

నెల్లూరు (బృందావనం) : నగరంలోని టీవీఎస్ కల్యాణ సదన్‌లో ఆదివారం వైఖానస సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన జిల్లా వైఖానస మొబైల్ ఫోన్ డైరక్టరీ ఆవిష్కరణ జరిగింది. 'నుడా' ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతుగా జిల్లాలో వైఖానస సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. సంఘం ప్రస్తావించినన ఆశ్రమం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు ప్రభుత్వంతో సంప్రదిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు వెల్లంచేటి చంద్రమౌళి మాట్లాడుతూ వైఖానస సంఘీయుల సమాచారం అందుబాటులో ఉంచడం హర్షణీయమన్నారు, టీటీడీ ఆగమశాస్త్ర సలహాదారు నల్లూరి రంగాచారి మాట్లాడుతూ వైఖానసుల ప్రాశస్త్యాన్ని వివరించారు. కార్యక్రమంలో విజయ హాస్పిటల్ డాక్టర్ హనుమత్‌ప్రసాద్, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరీప్రసాద్, మొబైల్ డైరీ సంకలనకర్త నారాయణం రామకృష్ణమాచార్యులు, నెల్లూరు జిల్లా వైఖానస సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఏపీ ప్రసాదాచార్యులు, ఉదయగిరి వెంకటశేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులకు శాలువలు, పుష్పమాలలతో, జ్ఞాపికలతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు.



వైఖానసన ఫోన్ డైరక్టరీ ఆవిష్కరిస్తున్న శ్రీనివాసులురెడ్డి, చంద్రమౌళి, డాక్టర్ హనుమత్ ప్రసాద్, రంగాచారి

ప్రజలను మోసం చేస్తున్న పాలకులు

ఎమ్మెల్సీ విఠపు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు

నెల్లూరు(సెంట్రల్): విభజన సమయంలో ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా పాలకులు ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో 'విభజన చట్టం అమలు–యువత' అనే అంశంపై ఆదివారం నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్రం, నిధులను తీసుకుని రావడంలో రాష్ట్ర ప్రభుత్వం రెండూ విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని చెప్పడం పచ్చిఅబద్ధమన్నా రు. ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. యువత ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు 24,25 తేదీల్లో నెల్లూరులో డీవైఎఫ్ఐ 14వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసుబ్రహ్మణ్యం, కిరణ్, సుధీర్, నాగార్జున, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమస్యల పరిష్కారానికి కృషి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు



మాట్లాడుతున్న శంకరనారాయణ

నెల్లూరు(సెంట్రల్): బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు. నగరంలోని రామ్మూర్తినగర్‌లోని కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాల సుబ్రహ్మణ్యం జిల్లా వ్యవహారాలను చూస్తారని, ఆయన అనుమతి లేకుండా ఎవరికి పదవులు ఇవ్వమని స్పష్టం చేశారు. జిల్లాలో కొందరు పనిగట్టుకుని సంఘాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. అలాంటి వారికి తగిన సమయంలో బుద్ధి చె బుతామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు ఒట్టూరు సంపత్‌రా జు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగిరేకుల ఆదిశేషు, నాయకులు శ్రీనివాస్, నర్సయ్య, శివాచారి ఉన్నారు.

గూడూరు డీఎస్పీ గిరిపై తప్పిన గురి

గతంలో గూడూరులో డీఎస్పీ పోస్టింగ్ కోసం పోలీసు సిబ్బంది పోటీ పడే వారు. ఇక్కడ పోస్టింగ్ కోసం ఉన్నత స్థాయిలో పైరవీలు సైతం చేసేవారు. కానీ తాజాగా క్రికెట్ బెట్టింగ్ వంటి అవినీతి ఆరోపణలతో గూడూరు డీఎస్పీ శ్రీనివాస్‌ను ఎస్పీ రామకృష్ణ వీఆర్‌కు పంపడంతో ఇక్కడకు వచ్చేందుకు డీఎస్పీలు జంకుతున్నారు.



గూడూరు డీఎస్పీ కార్యాలయం

గూడూరు: గూడూరు పోలీసు సబ్‌డివిజన్ 16 మండలాలు ఉన్నాయి. డివిజన్ పరిధిలో శాంతి భద్రతల సమస్య తక్కువగా ఉంటుంది. తమిళనాడు సరిహద్దు ప్రాంతం కాడంతో ఇసుక, సిలికా, ఎర్రచందనం స్మగ్లర్ల ద్వారా పెద్ద ఎత్తున మామూళ్లు వస్తుంటాయి. దీంతో గూడూరు డీఎస్పీగా వచ్చేందుకు పోలీసు సిబ్బంది ఎక్కువగా ఆసక్తి చూపుతుంటారు. ఇక్కడ పోస్టింగ్ కోసం ఉన్నత స్థాయిలో పైరవీలు సైతం చేస్తుంటారు. గూడూరు డీఎస్పీగా ఒకరు బదిలీపై వెళ్లిన రోజే మరొకరు బాధ్యతలు చేపడుతుంటారు. అలాంటి గూడూరు డీఎస్పీ కుర్చీ 20 రోజులుగా ఖాళీగా ఉండడం విశేషం. క్రికెట్ బెట్టింగ్ వంటి అవినీతి ఆరోపణలతో గూడూరు డీఎస్పీ శ్రీనివాస్‌ను ఎస్పీ రామకృష్ణ వీఆర్‌కు పంపడంతో ఇక్కడకు వచ్చేందుకు డీఎస్పీలు వెనుకడుగు వేస్తున్నారు.

డీఎస్పీల వెనకడుగు

గతంలో గూడూరు డీఎస్పీగా రావాలంటే ఉన్నత స్థాయి సిఫార్సుతో పాటు భారీగా ముడుపులు చెల్లించాలనే పుకార్లు షికార్లు చేసేవి. ఇక్కడకు వచ్చిన డీఎస్పీలు అయిష్టంగా తిరిగి వెళుతుండడంతో అది నిజమన్న నానుడి క్రమంగా ప్రజల్లో నెలకొంది. జిల్లా ఎస్పీగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరించినప్పట్నుంచి పోలీసు యంత్రాంగాన్ని గాడిన పెడుతున్నారు. బెట్టింగ్‌రాయులు, స్మగ్లర్లకు అండగా నిలుస్తున్న పోలీసు సిబ్బందిపై నిఘా ఉంచి వీఆర్‌కు పంపుతున్నారు. ఈ క్రమంలోనే గూడూరు డీఎస్పీ శ్రీనివాస్‌ను వీఆర్‌కు పంపారు. గతంలో పోస్టింగ్ కోసం పోటీపడే డీఎస్పీలు ఎవరూ ప్రస్తుతం బాధ్యతలు స్వీకరించేందుకు ముం దుకు రాకపోవడం విశేషం.

డీఎస్పీ నుంచి ఎస్పీ స్థాయికి

గూడూరు పోలీస్ సబ్‌డివిజన్ 1953లో ఏర్పాటైంది. ఇక్కడ డీఎస్పీలుగా పనిచేసిన వీఎస్ వ్యాస్, అశోక్ దళవాయ్, ఎం గోపీకృష్ణ వంటి వారు గొప్ప ఐపీఎస్ అధికారులుగా పేరు గడించారు. గ్రూప్–1 అధికారులైన బీవీ రమణకుమార్, వీవీఎస్ రామకృష్ణ గూ డూరులో డీఎస్పీలుగా పనిచేశారు. అనంతరం జిల్లా ఎస్పీలుగా బాధ్యతలు చేపట్టారు. అప్పట్లో వీరు నిబద్ధతతో పని చేసి ప్రజల ఆదరాభిమానాలను పొందారు. ఆ తరువాత బాధ్యతలు స్వీకరించిన పలువురు డీఎస్పీలు సైతం ప్రజల మన్ననలను కొంత మేర పొందారు. 2011 తరువాత డీఎస్పీ కుర్చీకి ఉన్న గౌరవం క్రమంగా మసకబారుతూ వస్తోంది. 2011 నవంబరు నుంచి 2013 జనవరి వరకు గూడూరు డీఎస్పీగా పనిచేసిన సురేష్‌కుమార్ అప్పట్లో పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. 2013 జనవరి 23న డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హనుమంతరావు కేవలం 3నెలలు మాత్రమే పనిచేశారు. అనంతరం తొలి మహిళా డీఎస్పీగా చౌడేశ్వరి బాధ్యతలు చేపట్టారు. దీంతో ఆయన తనను అన్యాయంగా బదిలీ చేశారని ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అనంతరం డీఎస్పీ చౌడేశ్వరి 2014 అక్టోబరు 11న పలు ఆరోపణలతో బదిలీ అయ్యారు. ఆ మరుసటి రోజే గూడూ రు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బాదిపల్లి శ్రీనివాస్‌ను ఈ ఏడాది జూలై 31న క్రికెట్ బెట్టింగ్‌తో పాటు సిలికా, ఇసుక అక్రమ రవాణాను ప్రోత్సహించి మామూళ్ల మారాజుగా పేరు తెచ్చుకుని వీఆర్‌కు బదిలీ అయ్యారు.

నివాసాన్ని సైతం మార్చుకుని

మున్సిపల్ కార్యాలయం పక్కనే డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేసినప్పట్నుంచి డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వారంతా వెనుకగా ఉండే గదుల్లో నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండేవారు. కానీ శ్రీనివాస్ అందుకు భిన్నంగా సొసైటీ ప్రాంతంలో భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. దీంతో సామాన్య ప్రజలు ఆయన ఇంటికెళ్లి తమ బాధలు చెప్పుకునేందుకు భయపడుతూ, ఆయన కార్యాలయానికి ఎప్పుడు వస్తారో తెలియక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అప్పట్లో తనను కలిసే వారి వివరాలు తెలియకుండా ఉండేందుకు డీఎస్పీ అద్దె భవనం తీసుకున్నారని ఆరోపణలు గుప్పుమన్నాయి. డివిజన్ పరిధిలో ఎర్రచందనం, ఇసుక, సిలికా అక్రమ రవాణాకు స్మగ్లర్ల నుంచి భారీగా ముడుపులు పుచ్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గూడూరు డీఎస్పీ శ్రీనివాస్ నెలకు రూ.కోటి అడుగుతున్నారని, గతంలో సూళ్లూరుపేట ఎస్సై జగన్‌మోహన్ రావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం కూడా పెద్ద చర్చనీయాంశమైంది.

పోలీసు వేధింపులు ప్రారంభం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు : నెల్లూరు నగరంలో, రూరల్ ప్రాంతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉంది. ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మంచి పేరు ఉంది. ఈ క్రమంలో అధికార పార్టీ వ్యూహాత్మక ఎత్తుగడకు తెర తీసింది. బెట్టింగ్ వ్యవహారంలో ఎమ్మెల్యేలను ఇరికించి ఇబ్బంది పెట్టాలని అమాత్యుల ద్వారా పోలీసులపై ఒత్తిడి తెచ్చారు. దీంతో పోలీసులు కూడా అదే రీతిలో వ్యవహరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. సమర్థవంతమైన అధికారిగా, ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తిగా ఎస్పీకి మంచి పేరు ఉంది. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా చట్టానికి లోబడి పనిచేస్తారు. బెట్టింగ్ వ్యవహారంలోనూ అధికార పార్టీ ఒత్తిళ్లను పట్టించుకోకుండా వచ్చారు. అయితే కేసు ముగింపు దశలో ఉన్నప్పుడు మళ్లీ విచారణకు తెర లేపడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బెట్టింగ్ రాకెట్ వ్యవహారంలో కీలకవ్యక్తి కృష్ణసింగ్‌తో పాటు 230 మందిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన బుకీలపై గంజాయి, పోలీసులపై దాడి చేశారని నాన్‌బెయిల్‌బుల్ కేసులను నమోదు చేశారు. 230 మందిలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు ఇతరులు కూడా ఉన్నారు. బెట్టింగ్ రాకెట్‌ను మూలాలతో నిర్మూలించడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు హర్షం ప్రకటించి పోలీసులు చర్యను సమర్థించారు. ఈ క్రమంలో ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ పలుమార్లు మాట్లాడుతూ బెట్టింగ్ వ్యవహారం ముగింపునకు వచ్చిందని దీనిలో ఎమ్మెల్యేలు, ఇతరులు ప్రమేయం లేదని నెల్లూరు, వెంకటగిరిలో ప్రకటించారు. పోలీసులు ప్రకటనలకు భిన్నంగా వ్యవహారం నడుస్తుండటం గమనార్హం.



Office of the Supdt. Of Police,
SPSR Nellore District, Nellore

Dated: 16.08.2017

NOTICE U/S 160 Cr.P.C

Sub: Police enquiries - SPSR Nellore District - Furnishing of required information regarding cricket betting affairs - Attendance for examination before the undersigned - Reg.

Ref: 1) Cr.No.185/2017 u/s 3 & 4 of AP Gaming Act and Sec. 20(b)(ii)(c) r/w 8(c) of NDPS Act of IV Town PS, Nellore.
2) Cr.No.191/2017 u/s 3 & 4 of A.P Gaming Act and Sec. 109,213 IPC of No.IV Town PS, Nellore.
3) Cr.No.146/2017 u/s 3 & 4 of AP Gaming Act and Sec. 20(b)(ii)(c) r/w 8(c) of NDPS Act of Kavali 1 Town PS.
4) Cr.No.308/2017 u/s 307 IPC and Sec. 3 & 4 of A.P Gaming Act of Nellore Rural PS.

***

In connection with the investigation in above reference cite[d] [c]ases, the undersigned felt that your examination is required for furnishi[ng] [i]nformation in your knowledge in connection with cricket betting affai[rs]. [T]herefore you are requested to appear before undersigned on 22.08.20[17] [a]t 1100 hrs at District Police Office, Nellore.

Addl. Supdt. Of Police (Admn.)
SPSR Nellore District,
Nellore.

ఎమ్మెల్యేకు ఇచ్చిన నోటీసు

నంద్యాలకు వెళ్లి మరీ నోటీసులు

పోలీసులు జారీ చేసిన నోటీసుల వ్యవహారం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ నెల 16వ తేదీన సిద్ధం చేసిన నోటీసులు నాలుగు రోజులు ఆలస్యంగా ఎమ్మెల్యేలకు అందజేశారు. 16వ తేదీన సిద్ధం చేసిన నోటీసుపై ఏఎస్పీ విఠలేశ్వర రావు 16న సంతకం చేసినట్లు ఉంది. సీఆర్‌పీ సెక్షన్ 160 ప్రకారం ఎస్పీ కార్యాలయానికి 22వ తేదీన హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నాయుడుపేట సీఐ రత్తయ్య, అతని బృందం కర్నూలు జిల్లాలోని నంద్యాల వెళ్లి ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి వ్యక్తిగతంగా అందజేశారు. అయితే ఈ వ్యవహారంలో పోలీసులు అడుగడుగునా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు. ఈ నెల మూడో తేదీన క్రికెట్ ప్రధాన బుకీ కృష్ణసింగ్‌ను అరెస్ట్ చేసి విలేకరుల సమావేశం నిర్వహించారు. బెట్టింగ్ వ్యవహారంలో ఎమ్మెల్యేల పాత్ర ఏమిలేదని, తమకు ఎలాంటి ఆధారాలు లభించలేదని ప్రకటించారు. ఆ తరువాత 14వ తేదీన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎస్పీని కలిసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు పాత్ర ఉంటే పేర్లు వెల్లడించి కేసు నమోదు చేయాలని, కొన్ని పత్రికల్లో తప్పుడు కథనాలు రాస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఏ ఎమ్మెల్యే పాత్ర బెట్టింగ్‌లో లేదని స్పష్టం చేశారు. మళ్లీ 16వ తేదీన నోటీసులు సిద్ధం చేసిన క్రమంలో 18న వెంకటగిరిలో ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్ వ్యవహారంలో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఎలాంటి పాత్ర లేదని చెప్పారు. అలాగే రెండో పర్యాయం కృష్ణసింగ్, ఇతరులను కస్టడీలోకి తీసుకుని విచారించిన సందర్భంలోనూ కేసు ముగింపులో ఉందని మరో ముగ్గురిను అరెస్ట్ చేస్తే కేసు ముగిసినట్లేనని చెప్పారు. దానికి భిన్నంగా హడావిడిగా నంద్యాల వెళ్లి నోటీసులు జారీ చేశారు.

ఎలాంటి విచారణనైనా ఎదుర్కొంటా

తాను విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నాని కృష్ణసింగ్‌తో సహా ఎవరి వద్ద ఒక రూపాయి తీసుకున్నది కానీ, వారితో సంబంధాలు నాకు లేవు. మేము ఎటువంటి తప్పు చేయలేదు. నిజాయితీగా ఉండే ముము పోలీసు విచారణకు హాజరై వారికి పూర్తిస్థాయిలో సహకరిస్తాం. బెట్టింగ్ వ్యవహారంలో నాపై ఇంత వరకు ఎలాంటి ఆరోపణ రాలేదు. నాకు ఎవరితోనూ సంబంధాలు, స్నేహాలు కూడా లేవు. ఏను క్రికెట్ బుకీ, పంటర్‌ని కాదు. అలాగే అసాంఘిక శక్తులను ప్రోత్సహించే వ్యక్తిని కాదు. కాబట్టే విచారణకు ధైర్యం గా వెళ్ళి అన్ని అంశాలపై మాట్లాడుతా. **-అనిల్‌కుమార్, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే**

విచారణ తరువాత అన్ని మాట్లాడుతా

22వ తేదీన ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరవుతా. అనంతరం అన్ని విషయాలపై మాట్లాడుతా. ఎవరి ప్రమేయం లేదని పదే పదే ప్రకటించిన పోలీసులు నోటీసులు జారీ చేయడంపై అనుమానాలు ఉన్నాయి. నేను ఎలాంటి తప్పు చేయలేదు.
-కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే

సాక్ష్యాలుగా మాత్రమే

బెట్టింగ్ విచారణ వ్యవహారంలో కొన్ని విషయాలపై సాక్ష్యాలు సేకరించడం కోసం ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశాం. ప్రజాప్రతినిధులు కాబట్టి నోటీసులు ద్వారా హాజరుకావాలని కోరాం. ఇది రాజకీయపరమైన అం శం కాదు. మిగిలిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఇతరులకు సంబంధం లేదు. **-పీహెచ్‌డీ రామకృష్ణ, ఎస్పీ**

పంచాయతీ కార్యదర్శులు కావలెను

- 462 మంది కార్యదర్శుల పోస్టులు ఖాళీ
- పట్టణ ప్రాంతాల్లో పనిచేసేందుకే మొగ్గు
- గ్రామాల్లో కార్యదర్శులకు అదనంగా బాధ్యతలు

సైదాపురం(వెంకటగిరి) : గ్రామీణాభివృద్ధిలో సర్పంచ్‌తో పాటు కీలకపాత్ర పోషించాల్సిన కార్యదర్శుల పోస్టులు జిల్లాలో అధికంగా ఖాళీగా ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించిందే తప్ప అలా జరగలేదు. దీంతో పల్లెల్లో అభివృద్ధి పడకేసింది. జిల్లాలో 940 పంచాయతీలకు 462 మంది కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. మిగిలిన 478 పంచాయతీలకు సమీప గ్రామ పంచాయతీ కార్యదర్శులే ఇన్‌చార్జిలుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కో కార్యదర్శి నాలుగు పంచాయతీలకు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తుండటంతో ఏ పంచాయతీకి కూడా సరైన న్యాయం చేయలేకపోతున్నారు. కాగా పల్లెల్లో కార్యదర్శుల కొరత కారణంగా పనులు సక్రమంగా జరగడంలేదు. వర్షాలు అడపాదడపా పడుతున్నా పారిశుద్ధ్య పనులు సాగడంలేదు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యదర్శులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలామందికి తమ ఊరికి కార్యదర్శి ఎవరో తెలియదంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు.



అక్కడే బాగుంటుంది..

తక్కువ సంఖ్యలో ఉన్న కార్యదర్శులు కూడా అధిక భాగం నియోజకవర్గ కేంద్రాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సమీపంలో పనిచేసేందుకు మొగ్గు చూపుతున్నారు. గతంలో బదిలీలు జరగ్గా అనేకమంది రీత్యా గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, కావలి, నెల్లూరు నగరం సమీప ప్రాంతాల్లో మాత్రమే పనిచేసేందుకు వెళ్లారు. ఇంకా కొంతమంది పట్టణాలకు డెప్యుటేషన్ చేయించుకుని వెళుతున్నారు.

బాధ్యతలు ఇవే..

- గ్రామ పంచాయతీల్లో రికార్డులను సక్రమంగా నిర్వర్తించడంతో పాటు ఇంటి పన్నులను వసూలు చేయాలి.
- సర్పంచులతో కలిసి పంచాయతీల్లో అన్ని కార్యక్రమాలను నిర్వహించాలి.
- సమావేశాలకు హాజరై తీర్మానాల అమలులో క్రియాశీలకంగా వ్యవహరించాలి.
- పంచాయతీ ఆస్తులను పరిరక్షించాలి. భూములు, స్థలాలు అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- స్వచ్ఛమైన నీరును అందించడంతో పాటు గ్రామాల్లో రోగాలు రాకుండా జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలి.
- జనన, మరణ సమాచారాన్ని ప్రతి నెల 5వ తేదీలోగా రెవెన్యూ అధికారులకు పంపించాలి.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణాలను అందించేందుకు గ్రామసభలను నిర్వహించాలి.
- గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు అందించే విషయంలో సహాయకారిగా వ్యవహరించాలి.

ఉదాహరణకు..

- చిల్లకూరు మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా తొమ్మిది మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.
- సైదాపురం మండలంలో 31 గ్రామ పంచాయతీలకు 11 మంది ఉన్నారు.
- రాపూరు మండలంలో 21 గ్రామ పంచాయతీలుండగా ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు.

మద్యం షాపు వద్దే వద్దు

నెల్లూరులో నిరసన తెలిపిన మహిళలు



షాపు ఎదుట బైఠాయించిన మహిళలు, నాయకులు

నెల్లూరు(మినీబైపాస్) : నెల్లూరులోని 36 వార్డు పరిధిలో బ్రహ్మానందపురంలో మద్యం దుకాణాన్ని మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం షాపు ఎదుట మహిళలు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వీరికి సీపీఎం, సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, నాయకులు మాట్లాడుతూ తొలుత బిరియానీ షాపు ఏర్పాటుచేస్తామని చెప్పి ఇప్పుడు మద్యం దుకాణం ప్రారంభించారన్నారు. దుకాణాన్ని తక్షణం తొలగించాలని ప్రభుత్వ అధికారులకు మద్యం షాపు వద్దని అర్జీలు ఇచ్చినా ప్రయోజనం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సమాచారం అందుకున్న నాలుగో పట్టణ పోలీసులు ఎస్సై అలీ అహ్మద్, ఏఎస్సై సలామ్, మహిళా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మహిళలతో మాట్లాడారు. దుకాణం తొలగించే వరకు ఆందోళన చేస్తామన్నారు.

1,500 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న దృశ్యం

నెల్లూరు(బృందావనం) : సినీనటుడు చిరంజీవి జన్మదినోత్సవం, 40 సంవత్సరాల సినీప్రస్థానం సందర్భంగా నెల్లూరు మినీబైపాస్‌రోడ్డులోని శ్రీమహేశ్వరం, పరమేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. చిరంజీవి యువత జిల్లా శాఖ అధ్యక్షుడు కొట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 1,500 మంది రక్తదానం చేశారు. వీరి నుంచి నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి నిర్వాహకులు రక్తాన్ని సేకరించారు. ముఖ్యఅతిథిగా యువత రాష్ట్ర అధ్యక్షుడు కటకం రామకృష్ణ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరులో పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. డీఆర్ ఉత్తమ హోటల్ అధినేత కొడవలూరు ధనుంజయరెడ్డి, అపోలో హాస్పిటల్స్ యూనిట్ హెడ్ నవీన్ రెడ్డి, నుడా డైరెక్టర్ ఖాజావలీ మాట్లాడారు. కార్యక్రమాన్ని యువత నాయకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, కారంపూడి కృష్ణారెడ్డి, ప్రశాంత్, వేణు, కిషోర్ పర్యవేక్షించారు.

మక్కాలో జేసీ ఇంతియాజ్



నెల్లూరు(పొగతోట) : జాయింట్ కలెక్టర్ ఏ మహమ్మద్ ఇంతియాజ్ ఈనెల 13వ తేదీన హజ్‌యాత్రకు బయలుదేరివెళ్లారు. యాత్రలో భాగంగా ఆదివారం ఆయన మక్కా మసీదును సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హజ్ యాత్ర పూర్తి చేసుకుని జేసీ వచ్చే నెల 6వ తేదీన నెల్లూరుకు చేరుకుంటారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం



ర్యాలీ చేస్తున్న దృశ్యం

వింజమూరు(ఉదయగిరి) : సరిహద్దుల్లో చైనా చేస్తున్న పనులకు వ్యతిరేకంగా చైనా వస్తువులను కొనకుండా బహిష్కరిద్దామని ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండు నుంచి బంగ్లా సెంటరు వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా స్వదేశీ జాగరణ్ మంచ్ ఇన్‌చార్జి దండే మధు మాట్లాడుతూ చైనా వల్ల మన దేశ ప్రాదేశిక సమగ్రతకు కలిగే ముప్పును ఇంటింటికీ తెలపాలన్నారు. చైనా వస్తువులకు ఆ దేశంలో డిమాండ్ లేక ఆర్థిక మాంద్యంలో ఉందన్నారు. వారి వస్తువులను మనం కొనుగోలు చేస్తే ఆర్థికంగా బలోపేతమవుతుందన్నారు. తద్వారా సంపాదించిన సొమ్ముతో మన దేశ సమగ్రతకు ముప్పు తెచ్చే ప్రమాదం ఉందన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి అమ్మవారి కుబేర కలశపూజ

నెల్లూరు (బృందావనం) : లోకకల్యాణార్థం నగరంలోని వీఆర్సీ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం రాత్రి కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి కుబేర కలశపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముక్కోటి మహాలక్ష్మి యాగంలోభాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రధాన అర్చకులు లలితా శివకుమారస్వామి ఆధ్వర్యంలో ఈ పూజలు, హోమాలు జరిగాయి. ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, నవగ్రహశాంతి, వ్యాపారాభివృద్ధి కలిగించాలని హోమాలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



పూజలు చేస్తున్న దృశ్యం

రాజరాజేశ్వరి ఆలయంలో

రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ప్రజలకు సకలశుభాలు కలగాలని, అష్టైశ్వర్యాలు ప్రాప్తించాలని వేడుకుంటూ అమ్మవారి భక్తుల ఆధ్వర్యంలో సామూహిక లలితా సహస్ర నామావళి పారాయణం నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు తంగిరాల రాధాకృష్ణశర్మ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పులి కోదండరామిరెడ్డి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రత్నం జయరామ్, తదితరులు పర్యవేక్షించారు.

కవుల రచనలను ప్రభుత్వమే ముద్రించాలి

- విద్వాన్ గానుగపెంట హనుమంతరావు



సూళ్లూరుపేట : కవుల రచనలను రాష్ట్ర ప్రభుత్వమే ముద్రించి సమాజానికి అందించాలని కడపకు చెందిన భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కవయిత్రి మొల్ల సాహితీ విద్యాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు గానుగపెంట హనుమంతరావు కోరారు. సూళ్లూరుపేటలో శనివారం సాహితీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. శ్రీకృష్ణ దేవరాయలు కాలంలో కవులకు, కళలకు, సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో ఆదరణ లభించేదన్నారు. ప్రస్తుతం కవి రచించిన కావ్యాలను, గ్రంథాలను తానే వెచ్చించి ప్రచురించుకోవాల్సిన పరిస్థితులు నెలకొనడమే కాకుండా వాటికి తగిన ఆదరణ, పోషణ కరువైందన్నారు. సమాజంలో దారి తప్పుతున్న మనుషులను మంచి వైపు మళ్లించే శక్తి సాహిత్యానికే ఉందన్నారు. సాహిత్యం సమాజాన్ని రక్షించే గొప్ప సంపద అన్నారు. కవితా ప్రపంచంలో నెల్లూరుకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఆచార్య ఆత్రేయ సొంత ప్రాంతమైన సూళ్లూరుపేటలో ఆయన విగ్రహాన్ని నెలకొల్పేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

తెలుగువాడే తెలుగుభాషకు శత్రువు..

తెలుగువాళ్లే తెలుగు భాషకు శత్రువులుగా తయారయ్యారని, పరాయి భాషపై వ్యామోహం చూపించడం వల్లే తెలుగు రచనలకు విలువ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. భాషకు ద్రోహం చేస్తే తల్లికి ద్రోహం చేసినట్టే అవుతుందని చెప్పారు. తెలుగువాడై పుట్టిన ప్రతిఒక్కరూ మాతృభాషను పూజించి అన్య భాషలను నేర్చుకోవాలని సూచించారు.

ఎల్ఎల్ఆర్ మేళాకు అనూహ్య స్పందన




నెల్లూరులో ఎల్ఎల్ఆర్ ఇస్తున్న డీటీసీ

నెల్లూరు(టౌన్) : ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ పొందేందుకు ఆదివారం నెల్లూరులోని రవాణ శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఎల్ఎల్ఆర్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. జిల్లాలో నెల్లూరుతో పాటు గూడూరు, కావలి, ఆత్మకూరు, సూళ్లూరుపేట ప్రాంతాల్లోని రవాణా కార్యాలయాల్లో ఈ మేళా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో వాహనదారులు ఆయా కార్యాలయాల్లో బారులు తీరారు. ఈ సందర్భంగా మొత్తం 2,178 మందికి ఎల్ఎల్ఆర్‌లు జారీచేశారు. ఇందుకు సంబంధించి చలానా రూపంలో రవాణ శాఖకు రూ.5.66 లక్షలు రెవెన్యూ వచ్చింది. నెల్లూరులో 1,108 మందికి ఎల్ఎల్ఆర్ ఇవ్వగా చలానా రూపంలో రూ.2,88,080 లక్షలు, గూడూరులో 373 మందికి, రూ.96,980, కావలిలో 284 మందికి, రూ.73,840, ఆత్మకూరులో 236 మందికి, రూ.61,360, సూళ్లూరుపేటలో 177 మందికి, రూ.46,020 రెవెన్యూ వచ్చినట్లు రవాణాశాఖ ఉప రవాణ కమిషనర్ ఎన్.శివరాంప్రసాద్ తెలిపారు. నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్టీఓ కిషోర్, ఎంవీఐలు సీతారామిరెడ్డి, బాలమురళీకృష్ణలు పాల్గొన్నారు.


మునిసి'పల్స్'

- ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీల ఏర్పాటు
- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- వినోద పన్నుకూ గండి



పన్నుపై శీ

జిల్లాలోని మున్సిపాల్టీలు, నెల్లూరు కార్పొరేషన్ పరి
ఫ్లెక్సీలకు సంబంధించిన పన్ను సక్రమంగా జమ
నిర్లిప్తత కనబరుస్తున్నారు. ఒక దానికి అనుమ
ఏర్పాటు చేస్తుండటంతో ఆదాయానికి భారీ
అమలయ్యాక నెల్లూరు కార్పొరేషన్లో వి
పన్నులో ప్రభుత్వం అమలు చేస్తు
చేసుకొని పలు మున్సిపాల్టీ
చెల్లిస్తున్నారు. –

ఖజానాకు గండి


ప్రకటనల పన్ను చెల్లించకుండానే వెలసిన అనధికార ఫ్లెక్సీలు

వెంకటగిరి:

పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్నా ఆదాయ మార్గాలు మాత్రం విస్తృతం కావడం లేదు. మున్సిపాల్టీకి ప్రధాన ఆదాయ వనరుల్లో వినోద పన్ను, ప్రకటనల పన్ను ఉన్నా వాటి వసూళ్లలో అధికారుల ఉదాసీనత కారణంగా పురపాలక సంఘ ఖజానాకు ఏటా గండిపడుతోంది. వెంకటగిరి మున్సిపాల్టీకి సినిమా హాళ్ల ద్వారా వినోద పన్ను ఏటా రూ.1.5 లక్షలు, ప్రకటనల ద్వారా కేవలం రూ.60 వేలు మాత్రమే వసూలవుతున్నాయి. వినోద పన్నుకు సంబంధించి ప్రస్తుతం ప్రభుత్వం స్లాబ్ విధానాన్ని అమలు చేస్తుండటంతో ఆదాయానికి గండిపడింది. ఈ ఏడాది బాహుబలి –2 సినిమా వెంకటగిరిలో సుమారు రూ.40 లక్షలకు పైగా వసూలు చేసినా ఆ సినిమాకు సంబంధించిన వినోద పన్నును స్లాబ్ రూపంలో తూతూమంత్రంగా చెల్లించారు. గతంలో టికెట్‌కు రూపాయి వంతున వినోద పన్నును చెల్లించాల్సి ఉండేది. ప్రకటనల బోర్డుల విషయంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారులను ప్రసన్నం చేసుకొని ఏ కూడల్లోనైనా ఫ్లెక్సీలు, బ్యానర్లను యథేచ్ఛగా ఏర్పాటు చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. వెంకటగిరి పోలేరమ్మ జాతర వంటి సందర్భాల్లో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేస్తుంటారు. వారు ఏటా ఇస్టానుసారం రేట్లు పెంచేస్తున్నారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా వినోద, ప్రకటనల పన్ను మున్సిపల్ ఖజానాకు జమకావడం లేదు.

వెంకటగిరి మున్సిపాల్టీ విస్తీర్ణం	-	23.50 కిలోమీటర్లు
వార్డులు	-	25
జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం	-	51,498
ప్రకటనల ద్వారా వస్తున్న వార్షికాదాయం	-	రూ.60 వేలు
వినోద పన్ను ద్వారా వస్తున్న వార్షికాదాయం	-	రూ.1.5 లక్షలు

హోర్డింగుల వేలానికి బ్రేక్

ఆస్పత్రి రోడ్డులో డివైడర్ల మధ్య ఏర్పాటు చేసిన ప్రకటనలు


గూడూరు:

ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, హోర్డింగులను పెట్టేస్తున్నారు. వీటికి సంబంధించిన పన్నులను వసూలు చేయకపోవడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడింది. గతంలో ఏటా ఫ్లెక్సీలు, హోర్డింగులకు గానూ మున్సిపాల్టీ విస్తీర్ణం, కూడలి ప్రాంతాల నేపథ్యంలో 82 హోర్డింగులను మాత్రమే ఏర్పాటు చేసేందుకు వీలుండేది. ఈ క్రమంలో రూ.2.8 లక్షల లక్ష్యాన్ని వసూలు చేశారు. ఈ క్రమంలో 2015 ఆగస్ట్‌లో పట్టణంలోని పలు కూడలి ప్రాంతాల్లో హోర్డింగులను ఏర్పాటు చేసేందుకు గానూ వేలం నిర్వహించారు. వేలాన్ని రూ.11 లక్షలకు దక్కించుకున్న వ్యక్తి వరుసగా మూడేళ్ల పాటు అదే మొత్తం చెల్లించేలా నిబంధనతో ప్రక్రియ జరిగింది. వేలాన్ని దక్కించుకున్న వ్యక్తి రూ.11 లక్షలకు గానూ మొదటి విడతగా రూ. 3.67 లక్షలు చెల్లించి, మిగిలిన మొత్తాన్ని చెల్లించకుండా జాప్యం చేయడంతో మున్సిపల్ అధికారులు నోటీసులను సైతం జారీ చేశారు. మరుసటి ఏడాది నుంచి ఫ్లెక్సీలు, హోర్డింగులకు ఎలాంటి వేలం నిర్వహించలేదు. 2015లో వేలం దక్కించుకున్న వ్యక్తి ఇప్పటి వరకూ పెనాల్టీతో కలిసి రూ.13,10,500 చెల్లించాల్సి ఉంది. వేలం నిర్వహించకుండా రెండేళ్లుగా వదిలేయడంతో మున్సిపాల్టీ ఆదాయానికి గండిపడింది.

ప్రకటనల పన్నుల్లో ఉదాసీనత


ట్రంక్‌రోడ్డు డివైడర్‌లో ప్రమాదకరంగా వేలాడుతున్న అనధికారిక బోర్డు

కావలి:


కావలి మున్సిపాల్టీ వినోద పన్నును మాత్రం కాస్త జాగ్రత్తగానే వసూలు చేస్తోంది. గతేడాది రూ.25 లక్షల వినోద పన్ను వసూలు చేయగా, ఈ ఏడాది రూ.85 లక్షలు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే ప్రకటనలపై పన్ను విషయంలో మాత్రం ఉదాసీన వైఖరిని అవలంబిస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకున్న టౌన్‌ప్లానింగ్ విభాగంలోని వారు అందినకాడికి దోచుకుంటున్నారు. కావలి పట్టణంలో నిత్యం హోర్డింగులు పుట్టగొడుగుల్లా వెలుస్తుంటాయి. కనీసం ఒక్కదానికి కూడా మున్సిపాల్టీ చలానాలు వసూలు చేయదు. మున్సిపల్ కార్యాలయానికి దగ్గర్లో, అధికారులు నిత్యం రాకపోకలు సాగించే రోడ్డుపైనే ప్రకటనలకు సంబంధించిన బోర్డులను అనుమతి లేకుండా విచ్చలవిడిగా పెట్టినా పట్టించుకోవడంలేదు. అప్పుడప్పుడూ కొత్త వ్యాపార సంస్థలు పది బోర్డులను ఏర్పాటు చేసుకొని వాటిలో ఐదు బోర్డులకు మాత్రమే చలానా చెల్లిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చేతులు తడుపుకొంటూ ఖజానాకు చిల్లుపడేలా చేస్తున్నారు. గతేడాది ప్రకటనల బోర్డుల ద్వారా రూ.3.3 లక్షలు మున్సిపాల్టీకి జమయ్యాయి. ఈ ఏడాది రూ.9.8 లక్షలను వసూలు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ప్రకటనల బోర్డులను ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎంపిక చేసిన చోటే ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే అడ్డదిడ్డంగా బోర్డులను ఏర్పాటు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

జీఎస్టీతో వినోద ప

నెల్లూరు(పొగతోట):

జీఎస్టీ అమలుతో కార్పొరేషన్‌కు వస్తున్న వినోద పన్ను ఆదాయానికి భారీగా గండిపడింది. కార్పొరేషన్‌కు ఏటా వినోద పన్ను రూపంలో రూ.1.8 కోట్ల ఆదాయం చేకూరుతుంది. అయితే మూడు నెలల నుంచి వినోద పన్ను ఆదాయం రావడంలేదు. జీఎస్టీ అమలుతో కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయంలో సగం కేంద్రానికి, సగం రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తోంది. గతంలో వినోద, ప్రకటనల పన్ను వసూల్లో టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించి నెలల మామూళ్లు వసూలు చేసేవారనే విమర్శలు ఉన్నాయి. నగరంలో పెద్ద పెద్ద హోర్డిం గులు, బ్యానర్లు, కటౌట్ల
న్నారు. ప్రకటనల రూపంలో కార్పొరేషన్‌కు
ఆదాయం సమకూరుతుంది. అయితే ప్రకటన
గులు కుమ్మక్కై ఒక హోర్డింగుకు అనుమతిచ్చి,
మూడు ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో షాపి
పార సంస్థలు, విద్యాసంస్థలు, హోటళ్ల అధిక


నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హోర్డింగులు



తకన్ను

...ధిలో ఏర్పాటు చేసిన హోర్డింగులు,
...కావడంలేదు. వసూలు చేయాల్సిన అధికారులు
...తి తీసుకొని ఇష్టారాజ్యంగా మూడు, నాలుగు
...గా గండిపడుతోంది. మరోవైపు జీఎస్టీ
...నోద పన్నుకూ గండిపడింది. వినోద
...న్న స్లాబ్ విధానాన్ని ఆసరాగా
...ల్లో నామమాత్రంగా

సాక్షి నెట్‌వర్క్

...ను ఏర్పాటు చేస్తు ...ఏటా రూ.40 లక్షల ...లిచ్చే వారితో ఉద్యో ... దాని ద్వారా రెండు, ...ంగ్‌మాళ్లు, పెద్ద వ్యా ...ంగా ఉన్నాయి. వీరు ప్రకటనలకు సంబంధించిన పన్నును చెల్లించాల్సి ఉంది. అయితే ఒక దానికి అనుమతి తీసుకొని అధికంగా హోర్డింగులు, బ్యానర్లను ఏర్పాటుచేయడంతో కార్పొరేషన్ ఆదాయానికి గండిపడుతోంది. ఈ విషయమై అనేక ఫిర్యాదులు రావడంతో కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించారు. అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన సుమారు 40 హోర్డింగులను తొలగించారు. నగరం లో ఏర్పాటు చేయడానికి అనుమతి ఉన్న హోర్డింగు లు, బ్యానర్లు, కటౌట్లకు నంబర్లను కేటాయించారు. నంబర్లు లేకుండా ఏర్పాటు చేస్తే తొలగిస్తున్నారు.

...న్నుకు గండి



ఏళ్లుగా వసూలు కాని
వినోదపన్ను

నాయుడుపేటటౌన్:

నాయుడుపేట మేజర్ పంచాయతీ నుంచి అప్‌గ్రేడై మున్సిపాల్టీ హోదాను దక్కించుకొని ఐదేళ్లు కావస్తున్నా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి వినోద పన్ను మున్సిపల్ శాఖకు జమ కాలేదు. ఏటా వినోద పన్నును కమర్షియల్ ట్యాక్స్ అధికారులు సుమారు రూ.4.5 లక్షల మేర వసూలు చేస్తున్నట్లు సమాచారం. మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు కూడా వినోద పన్ను ఐదేళ్లు, మొత్తం కలిపి 10 పదేళ్ల వరకు సుమారు రూ.45 లక్షల వరకు స్థానిక మున్సిపల్ శాఖకు జమకావాల్సి ఉంది. పట్టణంలో ప్రచార సంస్థలకు చెందిన భారీ హోర్డింగులు చాలా ఉన్నా, వాటికి పన్నులను వసులు చేయడం లేదని సమాచారం. భారీ హోర్డింగులను నాలుగు ఏర్పాటు చేస్తే, అందులో రెండింటికి మాత్రమే పన్నులు కడుతున్నట్లు తెలుస్తోంది. ఏటా భారీ హోర్డింగుల ప్రచార పన్నులు సుమారు రూ 1.35 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. పక్కగా లెక్కలు వెస్తే సుమారు రూ.మూడు లక్షల వరకు వసూలయ్యేందుకు అవకాశం ఉంటుంది. పట్టణంలో పలు పార్టీలకు సంబంధించిన నాయకుల పుట్టిన రోజులు, స్వాగతాలకు పలు ప్రధాన వీధుల్లో భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న ప్రచార బ్యానర్లకు ఒక్క రూపాయి కూడా వసులు చేయడం లేదు. అధికార పార్టీ నాయకులు బ్యానర్లకు పన్నులు కట్టకపోవడంతో ఇతర పార్టీలకు చెందిన వారి నుంచి పన్నులు వసులు చేసేందుకు అధికారులు వెనుకడుగేస్తున్నారు. మున్సిపల్ శాఖ నిబంధనల ప్రకారం ప్రచార బ్యానర్లకు ఒక చదరపు మీటర్‌కు రూ.135 వసులు చేయాలి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భారీగా ఏర్పాటు చేస్తున్న ప్రచార బ్యానర్లకు పన్నులను వసూలు చేయగలిగితే ఏటా సుమారు రూ.ఐదు లక్షలకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.


పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ప్రచార హోర్డింగులు

అంతా
అనధికారికం

ఆత్మకూరు రూరల్:

మేజర్ పంచాయతీగా ఉన్న ఆత్మకూరు 2012లో సీ గ్రేడ్ మున్సిపాల్టీగా రూపాంతరం చెందింది. గతంలో మేజర్ పంచాయతీగా ఉన్న క్రమంలో కేవలం ప్రకటనల ఆదాయం నామమాత్రంగానే ఉండేది. పంచాయతీ పరిధి కావడంతో ప్రకటనదారులు ఇష్టారాజ్యంగా ముఖ్య కూడళ్లలో బోర్డులను ఏర్పాటు చేసేవారు. ఇదే సంస్కృతి మున్సిపాల్టీగా రూపాంతరం చెందినా వీడలేదు. పట్టణ పరిధి చిన్నది కావడంతో ప్రకటనల ఆదాయం ఆశించిన మేర మున్సిపాల్టీకి అందడం లేదు. పట్టణంలో కేవలం సోమశిల రోడ్డు సెంటర్, బీఎస్సార్ సెంటర్, మున్సిపల్ బస్టాండ్ ప్రాంతాల్లోనే ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. ఇటీవల రోడ్డు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌ను సోమశిల రోడ్డు సెంటర్ నుంచి బైపాస్ కూడలి వరకు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో లాలీపప్ బోర్డులను మున్సిపాల్టీ ఆధీనంలో ఏర్పాటు చేశారు. ఒక్కో బోర్డుకు వారానికి రూ.100 చొప్పున వసూలు చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పెద్ద హోర్డింగ్‌లకు 10 స్క్వేర్ మీటర్లకు రూ.100, ల్యాండ్‌కు రూ.100 చొప్పున మొత్తం రూ.200 రుసుమను వారానికి వసూలు చేస్తున్నారు. ఈ బోర్డు సైజు బట్టి ధరలు మారుతాయి. 2016 – 17లో రూ.60 వేలు ప్రకటనలపై జమైనట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.15 వేలను వసూలు చేసినట్లు తెలిపారు. లాలీపప్ బోర్డులు, హోర్డింగులకు మూడు నెలలకు మించి అనుమతి మంజూరు చేయడం లేదని వివరించారు. కొన్ని చోట్ల అనధికారికంగా బోర్డులు ఉన్నాయని, తమ దృష్టికి వచ్చిన వాటికి రుసుము వసూలు చేస్తామని, చెల్లించకపోతే తొలగిస్తామని చెప్పారు.


ఆత్మకూరులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

సూళ్లూరుపేట:

సూళ్లూరుపేట మున్సిపాల్టీలో వినోద పన్ను నామమాత్రంగా వసూలవుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.38800 మాత్రమే వస్తున్నట్లు మున్సిపల్ లెక్కలు చెప్తున్నాయి. అడ్వర్‌టైజ్‌మెంట్ పన్నులను కూడా నామమాత్రంగానే వసూలు చేస్తున్నారు. దీనికి సంబంధించి రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు వస్తున్నట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి. వినోద పన్ను మాత్రం వాణిజ్యపన్నుల శాఖ ఆధికారులు వసూలు చేస్తారని, వాళ్లు వసూలు చేసిన మొత్తంలో మున్సిపాల్టీకి 90 శాతం చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపల్ అధికారులు వాణిజ్య పన్నుల శాఖ ఆధికారులకు దరఖాస్తు చేసుకుంటేనే ఈ మొత్తం వస్తుంది. నాయుడుపేట నగర పంచాయతీలో ఏడాదికి రూ.4 లక్షలు వస్తున్నట్లు చూపిస్తుండగా సూళ్లూరుపేట గ్రేడ్–3 మున్సిపాల్టీ కేవలం రూ.38800 చూపించడం విమర్శలకు తావిస్తోంది. అడ్వర్‌టైజ్‌మెంట్ పన్ను విషయంలోనూ లోపాలే కనిపిస్తున్నాయి. పుట్టిన రోజు, వర్ధంతి కార్యక్రమాలకు చదరపు మీటర్‌కు రూ.135 చెల్లించాలి. వ్యాపా ర, వాణిజ్య ప్రకటనలు, పెద్ద పెద్ద హోర్డింగులకు చదరపు మీటర్‌కు రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేయాల్సి ఉంది. సూళ్లూరుపేటలో రాజకీయ నాయకులు కొంతమందికి హోలీక్రాస్ సెంటర్ నుంచి చెం గాళమ్మ ఆలయం వరకు సందు లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ఆనవాయతీగా ఉంది.అయినా ఎవరూ ఒక్కపైసా చెల్లించిన దాఖలాల్లేవు. వ్యాపార, వాణిజ్యపరమైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకునేందుకు ఐదు ఏజెన్సీలు ఉన్నాయి.ఫ్లెక్సీలు, బోర్డులు సుమారు వంద వరకు ఉండగా, నిజా యతీగా వసూలు చేస్తే ఏడాదికి రూ.ఐదు లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వచ్చే అవకాశం ఉంది. అధికార పార్టీ నేతలకు సంబంధించిన ఫ్లెక్సీలనే ఎక్కువగా కడుతుండటంతో మున్సిపల్ పాలక వర్గం పట్టించుకోవడంలేదు.

నామమాత్రంగా వసూలు


తహసీల్దార్ కార్యాలయం వద్ద అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

విశ్రాంత వైద్యుడి ఇంట్లో చోరీకి యత్నం

కావలిరూరల్ : విశ్రాంత వైద్యుడి ఇంట్లో చోరీకి యత్నించి విలువైన వస్తువులేమీ దొరకకపోవడంతో దొంగ ఉత్త చేతులతో వెనుదిరిగిన ఘటన ఆదివారం తెలిసింది. పట్టణంలోని వెంగళరావు నగర్‌కు చెందిన విశ్రాంత డాక్టర్ ఎల్.మాలకొండయ్య తమ కుమార్తె అమెరికా నుంచి హైదరాబాద్‌కు రావడంతో వారం క్రితం ఇంటికి తాళం వేసుకొని వెళ్లారు. ఆదివారం వారి ఇంటి పనిమనిషి వచ్చి చూడగా తలుపులు తీసి ఉన్నాయి. ఇంట్లోని బీరువాల డోర్లు తెరిచి ఉన్నాయి. ఒక బీరువాను కింద పడవేసి తాళం తీసినట్లుగా ఉంది. ఇంట్లోని వస్తువులు చెల్లా చెదరుగా పడేసున్నాయి. వెంటనే ఆమె యజమానికి సమాచారమందించింది. ఇరుగుపొరుగు సమాచారంతో అక్కడికి చేరుకున్న 2 టౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, యజమాని మాలకొండయ్యతో మట్లాడారు. విలువైన వస్తువులు, బంగారం, నగదు ఎలాంటివి అందుబాటులో ఉంచలేదని ఆయన పోలీసులకు తెలిపారు. దీంతో దొంగ ఎటువంటి వస్తువులు దొంగిలించలేదని నిర్ధారించుకున్నారు. సీఐ జి.ఎల్.శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా విలియం కేరి జయంతి

నెల్లూరు(బృందావనం): బహు భాషా కోవిదుడు, సంఘ సంస్కర్త విలియం కేరి 256వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీసీ ఆసుపత్రి ప్రాంగణంలోని బేర్ బాప్టిస్టు చర్చిలో స్తుతి ఆరాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాస్టర్ దానం హిమకర్ అధ్యక్షత వహించారు. 'దేవుని నుంచి గొప్ప కార్యములు కోసం ఎదురుచూడుము. దేవుని కోసం గొప్ప కార్యక్రములు చేయుము' అన్న మాటలను సదా ఆచరించిన మహోన్నతుడు విలియంకేరి అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నిర్వాహకులు చంద్రలీల, చర్చి ప్రెసిడెంట్ ఐ.విజయకుమార్, కార్యదర్శి కేజేడబ్ల్యూ జయకుమార్, కోశాధికారి తంకమ్మ, సభ్యులు పి.ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

RAJASTHAN VIDYAPEETH UNIVERSITY
DISTANCE EDUCATION
B.TECH / DIPLOMA
(Civil, Mech, Elect, Comp: Sc, Chem, Automobile, etc.)
MBA/MCA/MSc/BBA/BCA
AUTHORISED STUDY CUM EXAM CENTRE
DEEPTHI ACADEMY
KAKINADA. 0884-2369677
98487 37777



■DDE: ఎట్టి విద్యార్హత లేకుండా 18సం॥ నిండిన వారికి ఎలిజిబిలిటి టెస్ట్ ద్వారా డైరెక్ట్‌గా డిగ్రీ మరియు ఒకే సం॥లో 10th & Inter. SVR కాలేజ్, చాకలి వీధి, నెల్లూరు. ఫోన్: 88853 36491. [NA-9689]

■డైరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

COMPUTER EDUCATION

■కంప్యూటర్ శిక్షణ: కేవలం 45రోజుల్లో నేర్చుకొని ఉద్యోగంపొందవచ్చును.కోర్సు:ఆఫీస్అసిస్టెంట్స్, GST Tally హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్, తెలుగు టైపింగ్ DTP. Ph: 88013 06394. [N-878177]

COACHING

■Banks, Groups, పోటీ పరీక్షలకు Arithmetic & Reasoning, 1st క్లాస్ to డిగ్రీ వరకు Maths Home Tution చెప్పబడును. 86864 49720, 94945 04094. [NA-7205]



PLOT FOR SALE

■అం॥ 35000లకే నెల్లూరు కార్పొరేషన్‌లో ఇల్లు కట్టుకొనుటకు 20 అడు॥లలో త్రాగు నీరు, తారు రోడ్లతో DTCP ప్లాట్లు 75% బ్యాంక్‌లోనుతో Rtd. Govt.ఉద్యోగులకు రాయితీ. 7660000348 [NA-6496]

■25% డిస్కౌంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ డాక్టర్స్, ఆఫీసర్స్‌కు మాత్రమే. NH5 మెయిన్‌రోడ్డుకు ఫాంహౌస్‌లకు, స్కూల్స్ ఇళ్ళకు అనువైన ప్లాట్స్, NUDA స్పాట్ రి॥తో కలవు. సెల్: 83095 88817. [NA-7198]

■NH5 సమీపంలో బండేపల్లిలో అప్రూవల్ కలిగిన వెంచర్ నందు వెంటనే ఇల్లు నిర్మించుకొనుటకు సదుపాయం కలిగిన 16 1/2 అం॥ ప్లాట్లు 2 అమ్మబడును. సెల్: 99890 01570. [NA-7220]

■నెల్లూరు,వెంకటాచలం,కసుమూరు,పొదలకూరు 4 లైన్ల రింగ్ రోడ్డుకి ఆనుకొని క్రికెట్ స్టేడియం, నగరవనం, సినీ స్టూడియో, ఇండస్ట్రీయల్ పార్క్ దగ్గర 1,50 వేలకే ప్లాట్JMR. Ph: 76619 29417 [NA-7178]

■ఆత్మకూర్ బస్టాండ్ నుండి 6కి.మీ. దూరంలో 4 రోడ్ల జంక్షన్‌కు, నరుకూరు సెంటర్ గేటెడ్ కమ్యూనిటీ డిటిసిపి అప్రూవ్డ్ అనుకూలమైన ధరలో. 80% బ్యాంక్ లోన్. 8008615946. [NA-7180]

■కొవ్వూరు నుండి పాటూరు మధ్య డిటిసిపి లేఅవుట్ నందు ఇళ్ళ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: జె.పి.ఎం. డెవలపర్స్, నెల్లూరు. 8985582342, 9985885801 [NA-7189]

■ఆత్మకూరు బస్టాండ్ నుండి 10 కి.మీ లో కొడవలూరుమం॥లోహైస్కూల్,ఇళ్ళప్రక్కనేఇళ్ళు నిర్మించుటకుఅన్నిసౌకర్యాలతోప్లాట్‌కే॥2.50వేలుస్పాట్ రిజిస్ట్రేషన్,బ్యాంకాక్ట్రిప్‌ఫ్రీ.సెల్:88868 88843 [NA-7222]

FOR SALE

■ Restaurant For Sale. Andhra Mirchi Family Restaurant in Tirupati. Adress: D.R Mahal Road, Nearby Bus Stand & Railway station.✆ 9010500017. [T-402]

TO-LET

■నెల్లూరు పెద్ద హాస్పిటల్ ఎదురుగా ఆర్.కె. టవర్ ప్లాట్ నెంబర్ 407, 3 బెడ్‌రూమ్ కార్ పార్కింగ్‌తో బాడుగకు కలదు. సంప్ర: 0861-2302666, 99499 21366. [N-878302]



ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర, సిరిమల్టీ ప్లెక్స్ ప్రక్కన, నెల్లూరు ✆ 99599 23006 [B-0047]

■శ్రీ రాఘవేంద్ర జ్యోతిష్యాలయం. పవిత్ర క్షేత్రం కాశీలో వాక్కుసిద్ధి, మంత్రసిద్ధి పొందిన శ్రీ రాఘవేంద్ర సిద్ధాంతి గారు మీ బొటనవేలు, హస్తరేఖలు ద్వారా ఎటువంటి సమస్యలైనా శాశ్వత పరిష్కారం చూపబడును. శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. 96522 26193. [NA-7181]

BUSINESS OFFER

■GST Filing మరియు ఇతర సేవలతో కూడిన CDSL Approved GST Suvidha కేంద్రాలు. నెల్లూరు జిల్లా ఏరియాలవారీగా Franchise ఇవ్వబడును. 9121927315 [N-614698]

■పేపర్ & థర్మాకోల్ ప్లేట్స్, తయారు చేయు హైడ్రాలిక్ - ఆటోమెటిక్ మిషన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. శ్రీ సాయిలక్ష్మి - 79954 35872 [R-143]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444. [N-878172]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE

■డిప్రెషన్, నత్తి, భయాలు, నిద్రలేమి, మెమొరి, ఏకాగ్రత, పీడకలలు, OCD, ADHO, అన్ని రకాల మానసిక, సెక్స్ సమస్యల పరిష్కారం. స్నేహ కౌన్సిలింగ్. 9346607090 [N-878233]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14248]

MARRIAGE SERVICES

■అన్ని కులములు, మతముల వారికి 1, 2వ, లేటు మ్యారేజిలకు ఉచిత రిజిస్ట్రేషన్ వివాహాది శుభ కార్యక్రమాలకు ఆర్కెస్ట్రా కలదు. వసుంధరసర్వీసెస్-83746 99751 [N-878306]

■కళ్యాణమస్తు మ్యారేజ్ బ్యూరో. నెల్లూరు. యాదవ కులస్తుల 1వ, 2వ, లేట్ మ్యారేజ్ సంబంధాలకై సంప్రదించండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ డేగా సునీల్‌కుమార్ యాదవ్: 99486 17156. [NA-7218]

TOURS & TRAVELS

■తేది -2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9కావేరి పుష్కరాలు3రో. 3,500/- (తమిళనాడు),18/9కావేరిపుష్కరాలు5రో. 5,500/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845980]



■Wanted Customer Relation Officer (Female) & Marketing Executives (Male). Qlf: Inter above, Opp. Nippo, Nlr. 9000144918, 7702027498 [NA-1215]

■Wanted Teachers for LKG, UKG, English Fluency is Must. B.V. Nagar Nellore. Cont: 91771 61737, 94901 52647. [NA-1216]

■Wanted Computer Operators. Computer Work. Qlf: Minimum Computer Knowledge. Sal: 6000/- to 10,000/- Any info: 9100358988. Vedayapalem (Nellore). [NA-7183]

■Wanted Data Entry Operators. Time: 9.00 AM to 6.00 PM. Typing Speed 30 WPM. Salary: 6,250/-. Contact: 9573301139, 82971 79233. [NA-6855]

■Wanted Lady Teachers With Fluency in English for K.G and Primary Classes. Contact: 90000 55135. [NA-7219]

■కోవూరున్యూలైఫ్ఇన్స్టిట్యూట్‌లో పనిచేయుటకు 40సం॥లలోపు క్రిష్టియన్ స్త్రీ/పు కావలెను. స్త్రీ. నర్సింగ్,పు.పాస్టర్ గా అనుభవం గల వారికి ప్రాధాన్యత. 95023 53987, 94919 23010. [N-878383]

■Govt Product Work పని చేయుటకు Data Entry Operators కావలెను. జీతం : 7000/- సంప్ర: 91218 97315. [N-614699]

■HDFC బ్యాంక్ ఆథరైజ్డ్ ఏజెన్సీ అయిన SSV Associates నందు పర్సనల్ బిజినెస్ లోన్స్ కొరకు టెలీకాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 8340900666 [N-878247]

■గ్రీన్ చిల్లి ఫ్యామిలీ రెస్టారెంట్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు అపోలో హాస్పిటల్ దగ్గర, హోటల్ నందు పనిచేయుటకు అనుభవంకల్గిన వెయిటర్స్ కావలెను. సంప్ర: 99080 50805, 94907 64443. [N-878248]

■ఫహీమ్ బాడి బిల్డింగ్ వర్క్‌షాపు (కరీంబాయ్) లో పని చేయుటకు వెల్డర్ & హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైనజీతం. డైలీ అలవెన్స్ ఇవ్వబడును. సంప్రదించండి : 98662 39894. [N-878175]

■ప్రముఖ ఆఫీసునందు కంప్యూటర్ ఆపరేటర్, కలక్షన్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, హెల్పర్స్, జీతం : 8000 నుండి 10,000. వివరాలకు సంప్ర: 84639 29141. [N-878242]

■బొల్లినేని హాస్పిటల్ ఎదురుగా HPCL పెట్రోల్ బంకులో నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు అబ్బాయిలు కావలెను. టైమింగ్: 8 PM - 9 AM జీ : 8500/- సంప్ర: 97057 12352. [N-878168]

■ప్రముఖ బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌కు అర్థమేటిక్ రీజనింగ్ (ట్యూటర్) డి.టి.పి ఆపరేటర్ రిసెప్షనిస్ట్ (F) కావలెను. వివరాలకు సంప్ర: 86862 47494 [N-1218]

■రిలయన్స్ కమ్యునికేషన్‌కు సేల్స్ & సర్వీస్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. రామలింగాపురం, నెల్లూరు. వివరాలకు సంప్ర : 95051 51257, 79899 69929. [NA-7176]

■బిజినెస్ ఏజెంట్స్ : అందంగా, ఆకర్షణీయంగా E/T మాట్లాడే M/Fఏజెంట్స్-10,టెలీకాలర్స్-2, టీమ్ లీడర్స్-2, అర్జెంట్‌గా కావలెను. జీతం: 7000 to 10,000/- సెల్: 83676 93824. [NA-7177]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత : 10th జీతం: 10000+ పెట్రోల్ అలవెన్సు. సెల్: 98660 10664. [NA-7192]

■మాఫైనాన్స్ఆఫీసు కావలి,కలిగిరి,వింజమూరు, కోట పరిసర ప్రాంతాలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ గా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. వివరాలకు సంప్ర: 76808 80218, 91006 00558. [NA-6857]

■డ్రైవర్లు, హెల్పర్లు నెల్లూరుటౌన్‌లో ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు పని చేయుటకు కావలెను. జీతం : 8000 to 10000 రూం+ భోజనం ఫ్రీ. 96186 10203, 81439 75773. [NA-7191]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి యువకులు కావలెను. జీతం + కమీషన్ అర్హత : ఇంటర్, ఏదైనా డిగ్రీ. సంప్ర: 94940 47169. [NA-7196]

■ఆటో డ్రైవర్స్, సేల్స్‌మెన్ : నెల్లూరు బ్రిటానియా బిస్కెట్ ఏజన్సీకి కావలెను. అనుభవం ఉన్న, స్థానికులకు ప్రాధాన్యత. సంప్ర: 94405 37080, 99663 00916. [NA-463]

■అభిరుచి డిస్ట్రిబ్యూటింగ్ కొరకు ఆటో డ్రైవర్లు, సేల్స్ మెన్స్ (8000), డెలివరి బాయ్స్ (7000) కావలెను. నవాబుపేట మెయిన్ రోడ్డు. 9912896814, 9885378278 [NA-7132]

■స్కూల్ వ్యాన్ నడుపుటకు అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. నెల్లూరు టౌన్ ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి : 90000 55135 [NA-7171]

■స్కూల్ వ్యాన్‌కి హెల్పర్స్, ఆయా వంట మనిషి మరియు వార్డెన్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. UNR స్కూల్, నవాబుపేట, నెల్లూరు.సెల్: 99896 86189. [NA-7221]

■తిరుపతిలోని Fitness Instituteలోయోగాట్రైనర్ గాపనిచేయుటకుఅర్హత,అనుభవంకల్గినలేడియోగా ట్రైనర్ కావలెను.వ:18-40సం. భోజనం, వసతి కల్పించబడును.స్త్రీలకుమాత్రమే.9515686264. [T-2678]

■ సిస్టమ్స్ గ్రూప్ కం॥ నందు పనిచేయుటకు 37మంది కావలెను. వ: (18-30), అ: (10th - P.G.) సంపా: 9000 - 20,000/-. Cont: రజని. 90323 23256, 73962 73787 [V-353]

■ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■DTH-Hub లో పని చేయుటకు టెక్నీషియన్ జీతం : (10 నుండి 12 వేలు) టెలీకాలర్స్ (జీతం 5 నుండి 8 వేలు) కావలెను. విజయమహల్ గేట్ బాక్స్‌టైప్ బ్రిడ్జి దగ్గర మారుతి సర్వీస్ స్టేషన్ ఎదురుగా నెల్లూరు. సంప్ర: 99894 95688. [NA-20]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

గూడూరు దాహార్తి తీర్చని కండలేరు జలాలు

- శాశ్వత తాగునీటి పథకానికి లీకులు
- తరచూ పగిలిపోతున్న పైప్‌లైన్లు
- నాసిరకంగా రూ.64.15కోట్ల పనులు
- దాహార్తితో అలమటిస్తున్న పట్టణ వాసులు



వాటర్ ట్యాంకు వద్ద కౌన్సిలర్లు, యువకుల నిరసన (ఫైల్)



పగిలిపోయిన పైప్‌కు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

గూడూరు : కాంట్రాక్టర్ కక్కుర్తి గూడూరు ప్రజల శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి గండికొట్టింది. కండలేరు నుంచి తాగునీటిని అందించి పట్టణ ప్రజల దాహార్తి తీర్చాలన్న ఆశయానికి లీకేజీలు పడుతున్నాయి. ఫలితంగా రూ.64.15కోట్ల ప్రజాధనం మట్టిపాలు చేసినట్టైంది. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాం లో గూడూరు పట్టణంలోని తాగునీటి సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శాశ్వత పరిష్కారం కోసం కండలేరు నుంచి తాగునీటిని అందించాలని వివరించారు. దీంతో తక్షణమే వైఎస్సార్ స్పందించి 2008లో రూ.64.15కోట్ల నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతో 2009 కండలేరు నుంచి గూడూరుకు తాగునీటిని తీసుకొచ్చేందుకు వేములపాళెం వద్ద రిజర్వాయర్ నిర్మించి, నీటిశుద్ధి చేసే పరికరాలను ఏర్పాటు చేశారు. కండలేరు నుంచి పైప్‌లైను పనులను ప్రారంభించారు. వైఎస్ఆర్ మరణానంతరం ఈ స్కీంలో కాంట్రాక్టర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు. డిజైన్‌లో ఉన్న ఇనుపు పైపులకు బదులు జీఆర్పీ పైపులు వేశారు. దీంతో అప్పుడే స్థానిక ప్రజా ప్రతినిధులు, ఈ పైపులు మన్నిక కావని, వెంటనే పనులను ఆపేయాలని మొత్తుకున్నా వినకుండా ఇష్టారాజ్యంగా ఆ పనులను కానిచ్చేశారు.

అందని నీళ్లు..పైపులకు లీకులు

కాంట్రాక్టర్ పైప్‌లైన్ డిజైన్‌లో మార్పులు చేసి, నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలివ్వడంతో ఆ నాటి నుంచీ, ఈ నాటి వరకూ వారంలో ఐదు రోజుల పాటు ఎక్కడో ఒక చోట పైప్‌లైన్ పగిలిపోతూ ఉంది. పట్టణా నికి తాగునీరు సక్రమంగా అందక ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. తరచూ ఈ పైప్‌లైన్ సైదాపురం, ఊటుకూరు తదితర గ్రామాల వద్ద పగిలిపోతూ ఉంది. అలాగే పగిలినచోట మరమ్మతులు చేపట్టి, నీటిని వదిలిన కొద్ది సేపటికే మరో చోట పైపులు పగిలిపోతూనే ఉన్నాయి. దీనిని బట్టే నాణ్యతా ప్రమాణాలు ఏమేరకు పాటించారో అర్థమవుతోంది.

నేదురుమల్లికి బంధువు కావడంతోనే..

ఈ పనులను దక్కించుకున్న కాంట్రాక్ట మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సమీపం బంధువు. దీంతో అధికారులు ఆయనకు వంతపాడారు. జీఆర్పీ పైపులు లేటెస్ట్ టెక్నాలజీ అని, వాటికి ఏమీ కావని డిజైన్‌లో మార్ప చేశారు. కండలేరు నుంచి గూడూరుకు 53కి.మీ. వరకూ పైప్‌లైన్‌ను వేశారు. వీటిలో ఏమాత్రం నాణ్యత లేకపోవడంతో చిన్నరాయి ఒత్తుకున్న పైపులు పగిలి పోతున్నాయి.

సీసీరోడ్లు ధ్వంసం..

పట్టణంలో నూతనంగా వేసిన సీసీ రోడ్లన్నింటినీ అన్నీ ఇంటర్నల్ పైప్‌లైన్ల పేరుతో ధ్వంసం చేశారు. ఈ పనులు 2010లో పూర్తి కావల్సి ఉండగా, 2013 వరకూ చేశారు. దీంతో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా తాగునీటి సరఫరాను ప్రారంభించారు. కానీ సీఎం తిప్పే కుళాయి నుంచి వచ్చిన నీరు మాత్రం కండలేరు నుంచి వచ్చినది కాదని, అవి విందూరు వాటర్ వర్క్స్ నుంచి వచ్చే నీరేనని కూడా అప్పటి ప్రజా ప్రతినిధులు చెప్పినా పట్టించుకోకుండా ప్రారంభించేసి ఓ పనైపోయిందనిపించుకున్నారు. ఆ పథకం పనులు పూర్తియ్యి మున్సిపాలిటీకి అప్పగించాక కూడా రెండేళ్లపాటు కాంట్రాక్టరే మెయింటెనెన్స్ పనులు చూడాలి. కానీ అవేమీ ఇప్పటి వరకూ చేసిన దాఖలాలు లేవు. కానీ చేసినట్లు మాత్రం రికార్డులు సృష్టించారు. 2014లో ఏర్పాటైన నూతన కౌన్సిల్‌లో కూడా వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు నాసిరకం పనులపై ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరినా, అధికార పక్షం పట్టీ పట్టనట్లు వ్యవహరించింది. దీంతో సమస్య యథాతథంగానే కొనసాగుతోంది. అయినప్పటికీ ప్రతి కౌన్సిల్‌లోనూ ఎల్లసిరి గోపాల్‌రెడ్డితోపాటు పలువురు కౌన్సిలర్లు గొడవ చేస్తూ ఉండటంతో అప్పటి పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వచ్చి పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిచ్చినట్లు తేల్చేశారు. కాంట్రాక్టర్‌కు సంబంధించి ఇంకా రూ.3 కోట్లు డిపాజిట్ ఉందని, దాని నుంచి మెయింటెనెన్స్‌కు నిధులు ఖర్చు చేస్తామని చెప్పారే గానీ, ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేదు.

నీళ్లు మురికిగా వస్తున్నాయి



తరచూ నీరు రావడం లేదు. అడిగితే సమాధానం చెప్పేవారు లేరు. పైపలు ఎక్కడ పడితే అక్కడ పగిలిపోయాయని చెబు తున్నారు. దీంతో తాగునీరు కూడా కొనుక్కోవాల్సి వస్తోంది.

- స్నేహలత, బొగ్గులదిబ్బ

తాగునీరు రాక ఇబ్బంది పడుతున్నాం



నెలలో 20 రోజుల వరకూ తాగునీరు అసలు సరఫరా కావడమే లేదు. దీంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. ఎప్పుడు అ డిగినా ఎక్క డో ఒక చోట పైపులు పగిలి పోతున్నాయని చెబుతున్నారు. **- మంజుల, కోనేటిమిట్ట**

నాణ్యతా లోపం వాస్తవమే

పైపులకు చుట్టూ శాండ్ బెడ్ ఉండాలి. కానీ ఎక్కడా పైపుల చుట్టూ ఇసుక వేసినట్లు కన్పిం చడం లేదు. దీంతోనే తరచూ పైపులు పగిలిపోతున్నాయి. శనివారం కూడా ఊటుకూరు వద్ద రెండు చోట్ల పగిలిపోయాయి. వాటిని సరిచేయడంతో డేగపూడి వద్ద ఆదివారం పగిలిపోయింది. పైపులు చిన్న రాయి తగిలినా పగిలిపోతూనే ఉన్నాయి. గతంలో దీనిపై ప్రభుత్వానికి నివేదిక కూడా పంపడం జరిగింది. **- కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి**

కొనసాగుతున్న బైక్ చోరీలు

తడ(సూళ్లూరుపేట): ద్విచక్ర వాహనాల చోరీ పరంపర తడలో కొనసాగుతూనే ఉంది. తాజాగా శ్రీకాళహస్తి మార్గంలో నివాసం ఉం టున్న తమిళనాడులోని తిరువణ్ణామలైకి చెందిన రమేష్ ఇంటి మెట్ల కింద ఉంచిన బైక్ శనివారం రాత్రి చోరీకి గురైం ది. బాధితుడి సమాచారం మేరకు మాంబట్టు సెజ్‌లోని ఓ పరిశ్రమలో పని చేస్తున్న రమేష్ ఎప్పటిలానే బైక్‌ను పార్క్ చేశాడు. ఆదివారం ఉదయం చూసే సరికి కనిపించలేదు. దీంతో తడ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

- తాతా జయప్రకాష్‌నారాయణ



విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందజేస్తున్న ప్రముఖులు

నెల్లూరు(బృందావనం): విద్యతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం కలుగుతుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మికుల కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తాతా జయప్రకాష్‌నారాయణ అన్నారు. గత పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 8.5పైగా జీపీఏ సాధించిన గౌడ విద్యార్థులకు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని పురమందిరంలో ప్రతిభాపురస్కారాల ప్రదానం, అభినందనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్న సంఘం, ట్రస్ట్ అధ్యక్షుడు కోసూరు గోవిందయ్యగౌడ్‌ను అభినందించారు. జిల్లా గౌడసంఘం నివేదించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరిస్తానన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన 102మం ది గౌడ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు, ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశంజిల్లా ఏసీబీ డీఎస్పీ తోటప్రభాకర్, ఆచార్య అన్నం సుబ్రహ్మణ్యంలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశిన శంకరరావుగౌడ్, ట్రస్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోసూరు గోవిందయ్యగౌడ్, ఆలపాక శ్రీనివాసులుగౌడ్, నాయుడు రాంప్రసాద్, నడవడి ముత్యంగౌడ్ పాల్గొన్నారు.

మంత్రి దళితులకు క్షమాపణ చెప్పాలి

విడవలూరు : రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని జిల్లా దళిత సంరక్షణ సమితి అధ్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరచడం దారుణమైన విషయమన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితులను అవమానపరచిన విషయం విధితమేనని, ఆయన బాటలోనే మంత్రులు కూడా నడవటం గమనార్హమన్నారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేయదన్న చందంగా అధికార పార్టీ నాయకులకు దళితులంటే చిన్నచూపని, ఇందుకు మంత్రి దళితులను ఉద్దేశించిన మాటలే నిదర్శనమన్నారు.

వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

- కనీస వేతనం రూ.13,500కు పెంచాలి
- సర్వసభ్య సమావేశంలో చొప్పా రవీంద్రబాబు

నెల్లూరు(అర్బన్): సమస్యల పరిష్కారానికి వీఆర్‌ఏలు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ చొప్పా రవీంద్రబాబు పిలుపునిచ్చారు. ఆదివారం దర్గామిట్టలోని ఎన్‌జీఓ భవన్‌లో గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్‌ఏలు) జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చొప్పా రవీంద్రబాబు మాట్లాడారు. గ్రామ సహాయకులకు కనీస గౌరవం ఇవ్వక పోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వీరిని ఉద్యోగులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వీఆర్‌ఏలకు కనీస వేతనం రూ.13,500 ఇస్తుందని, ప్రతి విషయంలో తెలంగాణాను కాపీ కొట్టే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీతాలను కూడా అక్కడి లాగే పెంచాలని డిమాండ్ చేశారు. ఐక్య ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు అల్లంపాటి పెంచలరెడ్డి, ముత్యం నరసింహులు, అసోసియేషన్ నాయకులు సుధాకర్, మధుసూదన్‌రావు, అశోక్ రెడ్డి, రమణయ్య , సుబ్రహ్మణ్య, మస్తానయ్య వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

స్థానిక ఎన్‌జీఓ హోంలో ఆదివారం జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్‌ఎల) నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ వీఆర్‌ఏ సంఘం అసోసియేట్ అధ్యక్షుడిగా మేరిగ రమేష్, అధ్యక్షుడిగా వీర్ల మస్తానయ్య, ప్రధాన కార్యదర్శిగా వి.సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా వై.శివప్రసాద్, స్పోర్ట్స్, ప్రచార కార్యదర్శిగా ప్రకాష్, ఉపాధ్యాక్షులుగా వెంకట సుబ్బయ్య, బత్తల నాగేశ్వరరావు, ఎం.బాబు, వి.లచ్చయ్య, సీహెచ్.రేణుక, సంయుక్త కార్యదర్శులుగా యు.సురేష్, ధనయ్య, బాలచెన్నయ్య, సీహెచ్.శ్రీను, నాగూర్‌భీ, నిర్వహణా కార్యదర్శిలుగా శివకుమార్, ప్రసన్నకుమార్, ఎం.పార్వతి, పులినరేష్, శ్రావణ్‌కుమార్, కార్యదర్శులుగా జబీనా, గురునాథం, జి.రామకృష్ణ, కె.హైమావతి, టి.వెంకటేశ్వర్లులతో పాటు కార్యనిర్వాహక సభ్యులుగా మరో 14 మందిని ఎన్నుకున్నారు.

ఇంట్లో చోరీ

నెల్లూరు సిటీ: ఇంటి బయటపడుకుని ఉండగా దొంగలు ఇంట్లోకి ప్రవేశించి నగలు చోరీ చేసిన ఘటన బాలాజీనగర్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు.. బాలాజీనగర్ రామ్‌జీనగర్‌లోని జీఎస్సార్ అపార్ట్‌మెంట్‌లో యల్లంపాటి కృష్ణయ్య వాచ్‌మెన్‌గా పనిచేస్తూ గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఓ గదిలో నివాసం ఉంటున్నాడు. శనివారం రాత్రి తాను ఉంటున్న గది తలుపులు వేయకుండా బయట నిద్రకు ఉపక్రమించాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు గదిలోకి ప్రవేశించి బీరువాలోని బంగారం, వెండి వస్తువులను దొంగలించారు. ఆదివారం వేకువన బీరువాలోని దుస్తులు చిందరవదరగా పడి ఉండడంతో చోరీ జరిగినట్లుగా గుర్తించి బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకటన్నర సవర బంగారు గొలుసు, అరసవర ఉంగరాలు, వెండి గొలుసులు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఏఎస్సై సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

బిట్రగుంట(కావలి): బోగోలు మండలం బంగారుపాళేనికి చెందిన కొండూరు మంజుల (25) అనే వివాహిత కుటుంబ కలహాల నేపథ్యంలో ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు కొండూరు మంజుల, భర్త బాబుకు మధ్య కొద్ది రోజుల నుంచి కుటుంబ కలహాలు ఉన్నాయి. నాలుగు రోజుల క్రితం భర్త బాబు సముద్రంలో వేట కోసం చెన్నై వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటి వద్ద కూడా మరోసారి వివాదం జరగడంతో మంజుల తన భర్త బాబుకు ఫోన్ చేసి పిలిపించింది. బాబు వచ్చి సర్దిచెప్పాడు. ఈ క్రమంలో మనోవేదనకు గురైన మంజుల ఇంటి ముందు కళ్లాపి చల్లేందుకు వినియోగించే రసాయనాన్ని తిని ఆత్మహత్యకు ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను కావలి ఆసుపత్రికి తరలిస్తుండగా ముంగమూరు సమీపంలోకి వచ్చేసరికి మృతిచెందింది. మృతురాలి తండ్రి పోతయ్య ఫిర్యాదు మేరకు బిట్రగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బీజేపీలో పలువురు చేరిక



బీజేపీలో చేరిన యువకులతో సురేంద్రరెడ్డి

నెల్లూరు (బారకాసు) : నగరంలోని శెట్టి గుంటరోడ్డు, అరుధం తీయవాడకు చెందిన 30 మంది యువకులు ఆదివారం బీజేపీలో చేరారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో వారంతా పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి సురేంద్రరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన తాటిపర్తి కల్యాణ్‌కుమార్, పులి విజయభాస్కర్‌తో పాటు బీజేపీ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, మండ్ల ఈశ్వరయ్య, మొద్దు భాస్కర్, కాయల మధు, జయచంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి



కళాకారిణితో పాఠశాల యాజమాన్యం

నెల్లూరు (టౌన్) : విద్యార్థులు చదువుతో పాటు మిగిలిన రంగాల్లో రాణించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని మంత్రి ఓఎస్‌డీ పెంచలరెడ్డి తెలిపారు. స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో డాక్టర్ కిషోర్స్‌రత్నం జెనెక్స్ స్కూల్స్ ఆధ్వర్యంలో సంస్కృతి పేరుతో 4వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరిపారు. పెంచలరెడ్డి మాట్లాడుతూ రత్నం విద్యాసంస్థల్లో కళలను ప్రోత్సహించడం, విద్యార్థులకు కళల్లో ప్రవేశం కల్పించడం అభినందనీయమన్నారు. భారతీయ నృత్యాల పట్ల విద్యార్థుల అభిరుచి పెంపొందించేందుకు, అన్ని రంగాల్లో ప్రావీణ్యులుగా చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారులు ముద్దుగారె యశోద, అదివో అల్లదివో, అఖిలాండేశ్వరి, జయజనార్దన, నెమలికి నాట్యం నేర్పి, స్వాగతం కృష్ణ, అయగిరి నందిని తదితర పాటలకు నృత్యాలు చేసిన అందరిని అలరించారు. రత్నం విద్యాసంస్థల డైరెక్టర్స్ కృష్ణకిషోర్, వాసంతికిషోర్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జీఎం రామ్మూర్తినాయుడు, సీనియర్ మేనేజర్ రాజేష్‌బాబు, ఆయా స్కూల్స్ ప్రిన్సిపల్స్, ఏఓలు, మేనేజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంఘటితంగా గణేష్ ఉత్సవాలు

విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి



మాట్లాడుతున్న సమితి నాయకులు పిట్టిసత్యనాగేశ్వరరావు, సురేంద్రరెడ్డి, మిడతల రమేష్

నెల్లూరు (బృందావనం) : నెల్లూరు నగర పరిధిలో వివిధ ప్రాంతాల్లో జరిగే గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వ, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జయప్రదం చేయాలని విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి నాయకులు తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి స్థానిక ట్రంకు రోడ్డు టీవీఎస్ కల్యాణసదన్‌లో ఆదివారం రాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివిధ హిందూధార్మిక సంస్థలు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులతో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కార్పొరేటర్ పిట్టి సత్యనాగేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడతల రమేష్ మాట్లాడారు. నిమజ్జనానికి సంబంధించి ఎటువంటి చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలి, నగరపాలక సంస్థ, పోలీసు, విద్యుత్ అధికారులతో చర్చించి వినాయక విగ్రహాలు ప్రతిష్టించే కూడళ్లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. వివిధ కూడళ్లలో గణేష్ ఉత్సవాలు స్థాపించిన వారికి గణేష్ జెండాలు అందజేస్తామన్నారు. విద్యుత్ శాఖ యంత్రాంగం గణేష్ మండపాల విద్యుద్దీకరణ కోసం రూ.10 వేలు డిమాండ్ డ్రాఫ్ట్ కట్టమంటున్నారని, ఇది సరికాదన్నారు. కొంత రుసుం మినహాయింపు ఇవ్వాలన్నారు.

సమస్యలొస్తే సమితిని సంప్రదించండి

విగ్రహాలు ఏర్పాటు చేసే వారికి ఎటువంటి సమస్య వచ్చినా ఆయా ప్రాంతాల నిర్వాహకుల విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితిని సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. నిర్వాహకులకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. వినాయక ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. ఇందు కోసం కార్యనిర్వాహక బృందాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేశామన్నారు. ఆ బృందం అధ్యక్షుడిగా బయ్యా వాసు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కార్పొరేటర్ పిట్టి నాగేశ్వరరావు, వేలూరు మహేష్. మెంటా రామమోహన్‌రావు, ఉపాధ్యక్షుడు మిడతల రమేష్, చెవుల యుగంధర్, కార్యదర్శులుగా ఏవీఆర్ మోహన్‌రావు, కె.జగన్‌మోహన్‌రావు తదితరులతో కమిటీ ఏర్పాటైందన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు పేదలకు వరం



ఉచిత శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న అతిథులు

నెల్లూరు (బారకాసు): పేదల నివాసిత ప్రాంతాల్లో వైద్య సేవలు నిర్వహించడం వల్ల ఇది వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలువురు వక్తలు కొనియాడారు. అమరావతి వైద్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని పొదలకూరురోడ్డులోని అమరావతి క్లినిక్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. శిబిరంలో షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్ డాక్టర్ సహజ ఆలూరు, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ దువ్వూరు దయాకర్‌రెడ్డి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింహపురి హాస్పిటల్ చైర్మన్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్ కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మొగరాల సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ జలదంకి సుధాకర్, సింహపురి చిల్డ్రన్ హోమ్ నిర్వాహకుడు సాల్మన్, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ పెంచల సుబ్బయ్య, మోపూరు భాస్కర్‌నాయుడు, డాక్టర్ మల్లు శ్రీనివాసులురెడ్డి, తిక్కవరపు ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ గీత, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతి కోసం ఎస్డీపీఐ కార్నర్ మీటింగ్స్



బాలాజీనగర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

నెల్లూరు (బృందావనం) : శాంతిస్థాపన కోసం ఆదివారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎస్డీపీఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ కాషిఫ్ మాట్లాడుతూ సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో దేశంలో కొట్టిచంపే నరహంతక సమూహాలకు వ్యతిరేకంగా ప్రజలు ఏకమవ్వండి అనే నినాదంతో ప్రజలను జాగృతం చేసేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా ఉద్యమంలో భాగంగా ఈ నెల 22న పురమందిరం ప్రాంగణంలోని రీడింగ్‌రూంలో ఉదయం 10 గంటలకు సమావేశం జరగనుందన్నారు. వీఆర్సీ నుంచి గాంధీబొమ్మ వరకు శాంతి, మతసామరస్యాన్ని చాటుతూ మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు మానవహారం నిర్వహిస్తున్నామన్నారు. లౌకికవాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

క్రికెట్‌లో విశాఖ ముందంజ

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో కేఓఆర్ఎం క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో విశాఖ టీమ్ దూసుకెళ్తోంది. 88 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బరిలోకి దిగిన విశాఖ జట్టు 90.5 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని నితీష్‌కుమార్ 110 పరుగులు, రఘురామ్ 38 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు అజిత్‌బాబు 4, ప్రసాద్ 2, తౌషిఫ్‌అహ్మద్ 2 వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 27 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. జట్టులోని రోషన్ పవన్‌కుమార్ 31 పరుగులు చేశారు. విశాఖ బౌలర్ యోగి 3 వికెట్లు తీశాడు. నెల్లూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేసిన విషయం తెలిసిందే. దీంతో విశాఖ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగుల ఆధిక్యం సాధించింది. దీంతో రెండో రోజు ఆట ముగిసింది.

ఇందిరాభవన్‌లో రాజీవ్‌గాంధీ జయంతి

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : నగరంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ దేశంలో స్థానిక సంస్థలకు నిధులు అందించడం, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్‌గాంధీ పునాదులు వేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంత కాలం రాజీవ్‌గాంధీని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉడతా వెంకటరావు, నాయకులు సీవీ శేషారెడ్డి, బాలసుధాకర్, అనురాధారెడ్డి, లతారెడ్డి, అరవ రామ్మోహన్, కాలేషా పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రుద్రాక్ష ఎగ్జిబిషన్ ప్రారంభం

నెల్లూరు(బృందావనం) : నగరంలోని డీఆర్‌ఉత్తమ్‌లో సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు రుద్రాక్ష ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రుద్రాక్ష నిపుణులు దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏకముఖి నుంచి 21 వరకు ముఖాల రుద్రాక్షలు, సాలిగ్రామాలు, మరకత శివలింగాలు, దక్షిణావృత శంఖులు అరుదుగా లభించే సిద్ధమాలలు ఈ ప్రదర్శనలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఎటువంటి రుసుం లేకుండా రుద్రాక్షలపై ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు అవగాహన కలిగిస్తామని పేర్కొన్నారు. అరుదైన రుద్రాక్షలను ప్రదర్శనకు ఉంచినట్లు వాటిని నెల్లూరీయులు తిలకించి వాటి ప్రాశస్త్యం తెలుసుకోవాలని దుర్గాప్రసాద్ తెలిపారు.

నిరుపేదలకు అన్నదానం

నెల్లూరు (బారకాసు) : సోడాలు అమ్ముకుంటున్న కుంకు బాలాజీ తన సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద అన్నదానం నిర్వహించారు. ఆలూరు ప్రభాకర్, సోమశేఖర్ దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నిరుపేదలు, వృద్ధులు, భిక్షగాళ్లు తదితరులు దాదాపు 400 మందికి పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గండికోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న బాలాజీ

సాక్షి సినిమా

ది సినిమా

స్క్రీన్–1 : ఆనందో బ్రహ్మ –12.10,03.00,10.10
ఫిదా–07.05
స్క్రీన్–2 : ఫిదా–12.15,03.20,10.10
బారెల్లే కీ బర్ఫీ–06.30
స్క్రీన్–3 : అనేబుల్ క్రియేషన్ తెలుగు–11.00,01.30,07.10 – లై–రాత్రి 10.20
టోయిలేట్ ఏక్‌ప్రేమ్ కథ–04.00
స్క్రీన్–4 : లై–12.00,03.10,06.45
అనేబుల్ క్రియేషన్ తెలుగు–రాత్రి 10.00
స్క్రీన్–5 : జై జానకీ నాయకా–12.05,03.15,06.55,10.25

ఎస్–2

స్క్రీన్–1 : లై–12.05,03.20,06.40,10.00
స్క్రీన్–2 : జై జానకీ నాయకా–11.40,02.50,06.45,10.05
స్క్రీన్–3 : ఫిదా–12.20,03.35,07.15,10.25
లీలామహల్ : ఆనందోబ్రహ్మ–12.00,03.10,06.55,10.00
అర్చన : జై జానకీ నాయకా–11.55,03.20,06.50,10.15

సిరి :

స్క్రీన్–1 : నక్షత్రం–11.55,03.10,06.55,10.10
స్క్రీన్–2 : నేనేరాజునేనేమంత్రి–12.00,03.00,07.00,10.00
నర్తకీ : నేనేరాజు నేనేమంత్రి–11.45,0.2,45,06.45,09.45

– నెల్లూరు సిటీ

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ట పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టిండాన్స్
2) టిండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.
తెల్ల రక్తకణాలు ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్ i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్ ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్ iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్ iv) గాయాలను మాన్పడం
v) బ్లడ్ కేన్సర్‌కు కారణం
1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.
శరీర భాగాలు అధ్యయనం
A) హృదయం i) ప్రినాలజీ
B) మెదడు ii) నెఫ్రాలజీ
C) కాలేయం iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు iv) పల్మనాలజీ
v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిపెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 2) 2 3) 4 4) 1
5) 4 6) 1

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,

21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?


22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

The relation between 1©5 and P8Z is as follows:
(3^{rd} from left) 1 © 5 :
+2 +3
(3^{rd} from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6^{th} from left) G 9 A :
–2 –3
(6^{th} from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.






పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు




రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది



చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు




మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కళాశాలల్లో ర్యాగింగ్ భూతం

- బయటకురాకుండా చేస్తున్న యాజమాన్యాలు
- కాలేజీలు విడిచి వెళుతున్న విద్యార్థులు
- అంతంతమాత్రంగానే అవగాహన కార్యక్రమాలు



నెల్లూరు(టౌన్) : ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కళాశాలల్లో అడుగుపెట్టే విద్యార్థులను ర్యాగింగ్ భూతం భయపెడుతుంది. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో ర్యాగింగ్ సంఘటనలు చెరిగిపోకముందే నెల్లూరులో ఓ సంఘటన చోటుచేసుకుంది. శనివారం నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇద్దరు జూనియర్లను సీనియర్లు చితకబాదారు. సీనియర్ల వికృత చేష్ట లకు జూనియర్లు మానసికంగా కుంగిపోతున్నారు. అడ్డుకోవాల్సిన కళాశాలల యాజమాన్యాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయి. ర్యాగింగ్ భూతం మహిళా కళాశాలలను సైతం వీడటం లేదు. ప్రధానంగా ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, యూనివర్సిటీల్లో ఎక్కువగా ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారు. గతేడాది విక్రమ సింహపురి యూనివర్సిటీ హాస్టల్‌లో జరిగిన సంఘటన విద్యార్థులను రెండు వర్గాలుగా విభజించింది. వీసీ, ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. ఇదే తరహాలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్లు వేధిస్తున్నారంటూ జూనియర్లు ఫిర్యాదు చేశారు. కొందరు విద్యార్థినులు చేసేదేమి లేక కళాశాలను వదిలి వెళుతున్నారనే ప్రచారం సాగుతోంది. కాగా కొన్ని కాలేజీలో ర్యాగింగ్ సంఘటనలు బయటకు రాకుండా యాజమాన్యాలు తొక్కి పెడుతున్నాయి. విద్యార్థులకు అవగాహన కల్పించడం లోనూ విఫలమయ్యాయి. ర్యాగింగ్ భూతం జిల్లాలో తీవ్రస్థాయిలో విస్తరించకముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

కఠిన శిక్షలు..

ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిరోధక చట్టం 1997 నుంచి అమలులోకి వచ్చింది. దీనిప్రకారం..

- వేధించడం, అవమానపరచడం చేసినా ఆరు నెలలు జైలుశిక్ష, రూ.1,000లు జరిమానా, లేదా రెండు అమలుచేసే అవకాశం.
- కొట్టడం, బలవంతం చేయడం, హెచ్చరించడం చేస్తే ఏడాది జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా, లేదా రెండు అమలుచేసే అవకాశం ఉంది.
- అక్రమ నిర్బంధం, అడ్డుకోవడం, బంధించడం, గాయపరచడం చేస్తే రెండేళ్ల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా, లేదా రెండు విధించవచ్చు.
- తీవ్రంగా గాయపరచడం, కిడ్నాప్, లైంగిక వేధింపులు, ప్రకృతికి విరుద్ధమైన నేరాలకు పాల్పడితే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, లేదా రెండు అమలుచేసే అవకాశం.
- చంపుట, ఆత్మహత్యకు ప్రేరేపించుట చేసినట్లయితే 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా, లేదా రెండు అమలుచేసే అవకాశం.

శిక్ష పడితే జీవితం అంధకారమే..

- విద్యార్థులకు ఆరునెలల లోపు శిక్ష పడితే చదువుతున్న కళాశాల నుంచి తొలగిస్తారు.
- ఆరునెలల కంటే ఎక్కువ శిక్ష పడితే సంబంధిత కళాశాలతో పాటు మరే ఇతర కళాశాలల్లో అడ్మిషన్ ఇవ్వరు.
- స్కాలర్‌షిప్పులు రద్దు చేస్తారు. సర్టిఫికెట్లు ఇవ్వరు. పరీక్ష ఫలితాలు వెల్లడించకుండా పెండింగ్‌లో ఉంచుతారు.

విద్యార్థులు ఏంచేయాలంటే ...

- కొత్తగా చేరిన విద్యార్థులు ప్రిన్సిపల్, అధ్యాపకులు, ర్యాగింగ్ నిరోధక కమిటీ సభ్యులు ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలి.
- ర్యాగింగ్ వాతావరణం కనిపించినా, ఎవరైనా భయపెట్టినా వెంటనే ఫిర్యాదు చేయాలి.
- కళాశాలలో జరుగుతున్న సంఘటనలు తల్లిదండ్రులు, సోదరుల దృష్టికి తీసుకెళ్లాలి.

యాజమాన్యాలు ఏం చేయాలంటే..

- క్యాంపస్, తరగతి గదులు, గ్రంథాలయం, క్యాంటీన్, వసతిగృహాలు, బస్టాండ్ ప్రాంతాల్లో ర్యాగింగ్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాల్లో కళాశాల యాజమాన్యాలు నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.
- రాత్రి సమయాల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ల వసతిగృహాల దగ్గరకు రాకుండా చర్యలు తీసుకోవాలి.
- కళాశాల ప్రారంభంలోనే పోలీసులతో ర్యాగింగ్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అల్ప సంతోషం కోసం ర్యాగింగ్‌కు పాల్పడితే జీవితం ఏవిధంగా నాశనం అవుతుందో అర్థమయ్యేలా చెప్పించాలి.
- విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి.
- పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పాలిటెక్నిక్, మెడికల్ కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటుచేయాలి.

నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

ర్యాగింగ్ జరిగితే బాధితులే కాకుండా ఎవరైనా ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు. వివరాలను గోప్యంగా ఉంచుతాం. ర్యాగింగ్‌లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు.
– బాలసుందరరావు, నెల్లూరు నగర ఇన్‌చార్జి డీఎస్పీ

స్నేహభావంతో మెలగాలి



విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి. నైతిక విలువల గురించి అధ్యాపకులు వారికి తెలియజేయాలి. ర్యాగింగ్ అనేది ఒకరి గురించి ఒకరు తెలుసుకునే విధంగా ఉండాలే గాని వికృత చేష్టలకు పాల్పడకూడదు. సీనియర్లు, జూనియర్లు అనే అహంభావం వీడి కలిసి మెలిసి ఉండాలి.
– శ్రీనివాస తేజ, మానసిక వైద్య నిపుణులు

చినశేష వాహనంపై వెంకయ్యస్వామి విహారం



హంస వాహనంపై స్వామివారు



స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

వెంకటాచలం(సర్వేపల్లి) : మండలంలోని గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా ఆదివారం చినశేషవాహన సేవ నిర్వహించారు. ఉదయం ఆలయంలో పూజలు చేశారు. అనంతరం స్వామివారిని చినశేషవాహనంపై ఉంచి ప్రత్యేక పూలతో అలంకరించి ఆలయం చుట్టూ ఊరేగించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం వైభంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవ ఏర్పాట్లను ఆశ్రమ కార్యనిర్వాహణాధికారి బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. చినశేషవాహన సేవకు సీహెచ్ శ్రీధర్ (నెల్లూరు), వై నరసింహారావు (సాతరాజుపాలెం), ఎన్.సుబ్బారాజు(కుల్లూరు రాజుపాలెం), దిలీప్‌కుమార్‌రెడ్డి (నెల్లూరు) ఉభయకర్తలుగా వ్యవహరించారు.

కనులపండువగా హంసవాహనసేవ

శనివారం రాత్రి హంసవాహనసేవ కనుల పండువగా సాగింది. ఈ ఉత్సవానికి మోచర్ల మధు (ఈదూరు), ఉప్పల మోహన్(వరిగొండ),నల్ల గుండ్ల గాంధీ (తెల్లపాడు), కాంద్ర రవీంద్రరెడ్డి (నెల్లూరు) తదితరులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. సోమవారం సూర్యప్రభ వాహనసేవ జరుగుతుంది.

జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అండర్ –16 జిల్లా బాల, బాలికల సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలను ఆదివారం నిర్వహించారు. బాలుర విభాగంలో సుబ్రహ్మణ్యం, సాయికుమార్, అశోక్, చిన్నారావు, యశ్వంత్, అమీర్, రాజ్‌ప్రకాష్, మల్లి యశ్వంత్, దేవ సుందర్, అమీర్, ఉదయ్, శివశంకర్, వెంకటేష్, రుషితేజ, రాజేష్, సాయిఉమేష్ ఆదిత్య, నారాయణ, బాలికల విభాగంలో శ్రావణి, ప్రసన్న, ప్రియాంక, గోవిందమ్మ, సంగీత, శ్రీలత, హేమలత, అర్జూ, నాగేశ్వరి, హబీబున్నీసా, కావ్యమిత్రా, దీపిక, సుప్రియ, సాయిమౌన్విత ఎంపికయ్యారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మలిరెడ్డి కోటారెడ్డి, సీహెచ్ రవికుమార్ తెలిపారు.

మునిసి'పల్స్'

- ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీల ఏర్పాటు
- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- వినోద పన్నుకూ గండి



పన్నుపై శీతకన్ను

జిల్లాలోని మున్సిపాల్టీలు, నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన హోర్డింగులు, ఫ్లెక్సీలకు సంబంధించిన పన్ను సక్రమంగా జమకావడంలేదు. వసూలు చేయాల్సిన అధికారులు నిర్లిప్తత కనబరుస్తున్నారు. ఒక దానికి అనుమతి తీసుకొని ఇష్టారాజ్యంగా మూడు, నాలుగు ఏర్పాటు చేస్తుండటంతో ఆదాయానికి భారీగా గండిపడుతోంది. మరోవైపు జీఎస్టీ అమలయ్యాక నెల్లూరు కార్పొరేషన్లో వినోద పన్నుకూ గండిపడింది. వినోద పన్నులో ప్రభుత్వం అమలు చేస్తున్న స్లాబ్ విధానాన్ని ఆసరాగా చేసుకొని పలు మున్సిపాల్టీల్లో నామమాత్రంగా చెల్లిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్

ఖజానాకు గండి


ప్రకటనల పన్ను చెల్లించకుండానే వెలసిన అనధికార ఫ్లెక్సీలు

వెంకటగిరి:

పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్నా ఆదాయ మార్గాలు మాత్రం విస్తృతం కావడం లేదు. మున్సిపాల్టీకి ప్రధాన ఆదాయ వనరుల్లో వినోద పన్ను, ప్రకటనల పన్ను ఉన్నా వాటి వసూళ్లలో అధికారుల ఉదాసీనత కారణంగా పురపాలక సంఘ ఖజానాకు ఏటా గండిపడుతోంది. వెంకటగిరి మున్సిపాల్టీకి సినిమా హాళ్ల ద్వారా వినోద పన్ను ఏటా రూ.1.5 లక్షలు, ప్రకటనల ద్వారా కేవలం రూ.60 వేలు మాత్రమే వసూలవుతున్నాయి. వినోద పన్నుకు సంబంధించి ప్రస్తుతం ప్రభుత్వం స్లాబ్ విధానాన్ని అమలు చేస్తుండటంతో ఆదాయానికి గండిపడింది. ఈ ఏడాది బాహుబలి–2 సినిమా వెంకటగిరిలో సుమారు రూ.40 లక్షలకు పైగా వసూలు చేసినా ఆ సినిమాకు సంబంధించిన వినోద పన్నును స్లాబ్ రూపంలో తూతూమంత్రంగా చెల్లించారు. గతంలో టికెట్‌కు రూపాయి వంతున వినోద పన్నును చెల్లించాల్సి ఉండేది. ప్రకటనల బోర్డుల విషయంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారులను ప్రసన్నం చేసుకొని ఏ కూడల్లోనైనా ఫ్లెక్సీలు, బ్యానర్లను యథేచ్ఛగా ఏర్పాటు చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. వెంకటగిరి పోలేరమ్మ జాతర వంటి సందర్భాల్లో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేస్తుంటారు. వారు ఏటా ఇష్టానుసారం రేట్లు పెంచేస్తున్నారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా వినోద, ప్రకటనల పన్ను మున్సిపల్ ఖజానాకు జమకావడం లేదు.

వెంకటగిరి మున్సిపాల్టీ విస్తీర్ణం	-	23.50 కిలోమీటర్లు
వార్డులు	-	25
జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం	-	51,498
ప్రకటనల ద్వారా వస్తున్న వార్షికాదాయం	-	రూ.60 వేలు
వినోద పన్ను ద్వారా వస్తున్న వార్షికాదాయం	-	రూ.1.5 లక్షలు

హోర్డింగుల వేలానికి బ్రేక్


ఆస్పత్రి రోడ్డులో డివైడర్ల మధ్య ఏర్పాటు చేసిన ప్రకటనలు

గూడూరు:

ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, హోర్డింగులను పెట్టేస్తున్నారు. వీటికి సంబంధించిన పన్నులను వసూలు చేయకపోవడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడింది. గతంలో ఏటా ఫ్లెక్సీలు, హోర్డింగులకు గానూ మున్సిపాల్టీ విస్తీర్ణం, కూడలి ప్రాంతాల నేపథ్యంలో 82 హోర్డింగులను మాత్రమే ఏర్పాటు చేసేందుకు వీలుండేది. ఈ క్రమంలో రూ.2.8 లక్షల లక్ష్యాన్ని వసూలు చేశారు. ఈ క్రమంలో 2015 ఆగస్ట్‌లో పట్టణంలోని పలు కూడలి ప్రాంతాల్లో హోర్డింగులను ఏర్పాటు చేసేందుకు గానూ వేలం నిర్వహించారు. వేలాన్ని రూ.11 లక్షలకు దక్కించుకున్న వ్యక్తి వరుసగా మూడేళ్ల పాటు అదే మొత్తం చెల్లించేలా నిబంధనతో ప్రక్రియ జరిగింది. వేలాన్ని దక్కించుకున్న వ్యక్తి రూ.11 లక్షలకు గానూ మొదటి విడతగా రూ.3.67 లక్షలు చెల్లించి, మిగిలిన మొత్తాన్ని చెల్లించకుండా జాప్యం చేయడంతో మున్సిపల్ అధికారులు నోటీసులను సైతం జారీ చేశారు. మరుసటి ఏడాది నుంచి ఫ్లెక్సీలు, హోర్డింగులకు ఎలాంటి వేలం నిర్వహించలేదు. 2015లో వేలం దక్కించుకున్న వ్యక్తి ఇప్పటి వరకూ పెనాల్టీతో కలిసి రూ.13,10,500 చెల్లించాల్సి ఉంది. వేలం నిర్వహించకుండా రెండేళ్లుగా వదిలేయడంతో మున్సిపాల్టీ ఆదాయానికి గండిపడింది.

ప్రకటనల పన్నుల్లో ఉదాసీనత


ట్రంక్‌రోడ్డు డివైడర్‌లో ప్రమాదకరంగా వేలాడుతున్న అనధికారిక బోర్డు

కావలి:

కావలి మున్సిపాల్టీ వినోద పన్నును మాత్రం కాస్త జాగ్రత్తగానే వసూలు చేస్తోంది. గతేడాది రూ.25 లక్షల వినోద పన్ను వసూలు చేయగా, ఈ ఏడాది రూ.85 లక్షలు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే ప్రకటనలపై పన్ను విషయంలో మాత్రం ఉదాసీన వైఖరిని అవలంబిస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకున్న టౌన్‌ప్లానింగ్ విభాగంలోని వారు అందినకాడికి దోచుకుంటున్నారు. కావలి పట్టణంలో నిత్యం హోర్డింగులు పుట్టగొడుగుల్లా వెలుస్తుంటాయి. కనీసం ఒక్కదానికి కూడా మున్సిపాల్టీ చలానాలు వసూలు చేయదు. మున్సిపల్ కార్యాలయానికి దగ్గర్లో, అధికారులు నిత్యం రాకపోకలు సాగించే రోడ్డుపైనే ప్రకటనలకు సంబంధించిన బోర్డులను అనుమతి లేకుండా విచ్చలవిడిగా పెట్టినా పట్టించుకోవడంలేదు. అప్పుడప్పుడూ కొత్త వ్యాపార సంస్థలు పది బోర్డులను ఏర్పాటు చేసుకొని వాటిలో ఐదు బోర్డులకు మాత్రమే చలానా చెల్లిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చేతులు తడుపుకొంటూ ఖజానాకు చిల్లుపడేలా చేస్తున్నారు. గతేడాది ప్రకటనల బోర్డుల ద్వారా రూ.3.3 లక్షలు మున్సిపాల్టీకి జమయ్యాయి. ఈ ఏడాది రూ.9.8 లక్షలను వసూలు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ప్రకటనల బోర్డులను ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎంపిక చేసిన చోటే ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే అడ్డదిడ్డంగా బోర్డులను ఏర్పాటు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

జీఎస్టీతో వినోద పన్నుకు గండి

నెల్లూరు(పొగతోట):

జీఎస్టీ అమలుతో కార్పొరేషన్‌కు వస్తున్న వినోద పన్ను ఆదాయానికి భారీగా గండిపడింది. కార్పొరేషన్‌కు ఏటా వినోద పన్ను రూపంలో రూ.1.8 కోట్ల ఆదాయం చేకూరుతుంది. అయితే మూడు నెలల నుంచి వినోద పన్ను ఆదాయం రావడంలేదు. జీఎస్టీ అమలుతో కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయంలో సగం కేంద్రానికి, సగం రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తోంది. గతంలో వినోద, ప్రకటనల పన్ను వసూల్లో టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించి నెలల మామూళ్లు వసూలు చేసేవారనే విమర్శలు ఉన్నాయి. నగరంలో పెద్ద పెద్ద హోర్డిం గులు, బ్యానర్లు, కటౌట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రకటనల రూపంలో కార్పొరేషన్‌కు ఏటా రూ.40 లక్షల ఆదాయం సమకూరుతుంది. అయితే ప్రకటనలిచ్చే వారితో ఉద్యోగులు కుమ్మక్కై ఒక హోర్డింగుకు అనుమతిచ్చి, దాని ద్వారా రెండు, మూడు ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో షాపింగ్‌మాళ్లు, పెద్ద వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, హోటళ్లు అధికంగా ఉన్నాయి. వీరు ప్రకటనలకు సంబంధించిన పన్నును చెల్లించాల్సి ఉంది. అయితే ఒక దానికి అనుమతి తీసుకొని అధికంగా హోర్డింగులు, బ్యానర్లను ఏర్పాటుచేయడంతో కార్పొరేషన్ ఆదాయానికి గండిపడుతోంది. ఈ విషయమై అనేక ఫిర్యాదులు రావడంతో కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించారు. అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన సుమారు 40 హోర్డింగులను తొలగించారు. నగరంలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, కటౌట్లకు నంబర్లను కేటాయించారు. నంబర్లు లేకుండా ఏర్పాటు చేస్తే తొలగిస్తున్నారు.



నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హోర్డింగులు

ఏళ్లుగా వసూలు కాని వినోదపన్ను


పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ప్రచార హోర్డింగులు

నాయుడుపేటటౌన్:

నాయుడుపేట మేజర్ పంచాయతీ నుంచి అప్‌గ్రేడై మున్సిపాల్టీ హోదాను దక్కించుకొని ఐదేళ్లు కావస్తున్నా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి వినోద పన్ను మున్సిపల్ శాఖకు జమ కాలేదు. ఏటా వినోద పన్నును కమర్షియల్ ట్యాక్స్ అధికారులు సుమారు రూ.4.5 లక్షల మేర వసూలు చేస్తున్నట్లు సమాచారం. మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు కూడా వినోద పన్ను ఐదేళ్లు, మొత్తం కలిపి 10 పదేళ్ల వరకు సుమారు రూ.45 లక్షల వరకు స్థానిక మున్సిపల్ శాఖకు జమకావాల్సి ఉంది. పట్టణంలో ప్రచార సంస్థలకు చెందిన భారీ హోర్డింగులు చాలా ఉన్నా, వాటికి పన్నులను వసులు చేయడం లేదని సమాచారం. భారీ హోర్డింగులను నాలుగు ఏర్పాటు చేస్తే, అందులో రెండింటికి మాత్రమే పన్నులు కడుతున్నట్లు తెలుస్తోంది. ఏటా భారీ హోర్డింగుల ప్రచార పన్నులు సుమారు రూ 1.35 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. పక్కగా లెక్కలు వెస్తే సుమారు రూ.మూడు లక్షల వరకు వసూలయ్యేందుకు అవకాశం ఉంటుంది. పట్టణంలో పలు పార్టీలకు సంబంధించిన నాయకుల పుట్టిన రోజులు, స్వాగతాలకు పలు ప్రధాన వీధుల్లో భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న ప్రచార బ్యానర్లకు ఒక్క రూపాయి కూడా వసులు చేయడం లేదు. అధికార పార్టీ నాయకులు బ్యానర్లకు పన్నులు కట్టకపోవడంతో ఇతర పార్టీలకు చెందిన వారి నుంచి పన్నులు వసులు చేసేందుకు అధికారులు వెనుకడుగేస్తున్నారు. మున్సిపల్ శాఖ నిబంధనల ప్రకారం ప్రచార బ్యానర్లకు ఒక చదరపు మీటర్‌కు రూ.135 వసులు చేయాలి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భారీగా ఏర్పాటు చేస్తున్న ప్రచార బ్యానర్లకు పన్నులను వసూలు చేయగలిగితే ఏటా సుమారు రూ.ఐదు లక్షలకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

అంతా అనధికారికం


ఆత్మకూరులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

ఆత్మకూరు రూరల్:

మేజర్ పంచాయతీగా ఉన్న ఆత్మకూరు 2012లో సీ గ్రేడ్ మున్సిపాల్టీగా రూపాంతరం చెందింది. గతంలో మేజర్ పంచాయతీగా ఉన్న క్రమంలో కేవలం ప్రకటనల ఆదాయం నామమాత్రంగానే ఉండేది. పంచాయతీ పరిధి కావడంతో ప్రకటనదారులు ఇష్టారాజ్యంగా ముఖ్య కూడళ్లలో బోర్డులను ఏర్పాటు చేసేవారు. ఇదే సంస్కృతి మున్సిపాల్టీగా రూపాంతరం చెందినా వీడలేదు. పట్టణ పరిధి చిన్నది కావడంతో ప్రకటనల ఆదాయం ఆశించిన మేర మున్సిపాల్టీకి అందడం లేదు. పట్టణంలో కేవలం సోమశిల రోడ్డు సెంటర్, బీఎస్సార్ సెంటర్, మున్సిపల్ బస్టాండ్ ప్రాంతాల్లోనే ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. ఇటీవల రోడ్డు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌ను సోమశిల రోడ్డు సెంటర్ నుంచి బైపాస్ కూడలి వరకు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో లాలీపప్ బోర్డులను మున్సిపాల్టీ ఆధీనంలో ఏర్పాటు చేశారు. ఒక్కో బోర్డుకు వారానికి రూ.100 చొప్పున వసూలు చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పెద్ద హోర్డింగ్‌లకు 10 స్క్వేర్ మీటర్లకు రూ.100, ల్యాండ్‌కు రూ.100 చొప్పున మొత్తం రూ.200 రుసుమను వారానికి వసూలు చేస్తున్నారు. ఈ బోర్డు సైజు బట్టి ధరలు మారుతాయి. 2016 – 17లో రూ.60 వేలు ప్రకటనలపై జమైనట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.15 వేలను వసూలు చేసినట్లు తెలిపారు. లాలీపప్ బోర్డులు, హోర్డింగులకు మూడు నెలలకు మించి అనుమతి మంజూరు చేయడం లేదని వివరించారు. కొన్ని చోట్ల అనధికారికంగా బోర్డులు ఉన్నాయని, తమ దృష్టికి వచ్చిన వాటికి రుసుము వసూలు చేస్తామని, చెల్లించకపోతే తొలగిస్తామని చెప్పారు.

నామమాత్రంగా వసూలు

సూళ్లూరుపేట:

సూళ్లూరుపేట మున్సిపాల్టీలో వినోద పన్ను నామమాత్రంగా వసూలవుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.38800 మాత్రమే వస్తున్నట్లు మున్సిపల్ లెక్కలు చెప్తున్నాయి. అడ్వర్‌టైజ్‌మెంట్ పన్నులను కూడా నామమాత్రంగానే వసూలు చేస్తున్నారు. దీనికి సంబంధించి రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు వస్తున్నట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి. వినోద పన్ను మాత్రం వాణిజ్యపన్నుల శాఖ ఆధికారులు వసూలు చేస్తారని, వాళ్లు వసూలు చేసిన మొత్తంలో మున్సిపాల్టీకి 90 శాతం చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపల్ అధికారులు వాణిజ్య పన్నుల శాఖ ఆధికారులకు దరఖాస్తు చేసుకుంటేనే ఈ మొత్తం వస్తుంది. నాయుడుపేట నగర పంచాయతీలో ఏడాదికి రూ.4 లక్షలు వస్తున్నట్లు చూపిస్తుండగా సూళ్లూరుపేట గ్రేడ్–3 మున్సిపాల్టీ కేవలం రూ.38800 చూపించడం విమర్శలకు తావిస్తోంది. అడ్వర్‌టైజ్‌మెంట్ పన్ను విషయంలోనూ లోపాలే కనిపిస్తున్నాయి. పుట్టిన రోజు, వర్ధంతి కార్యక్రమాలకు చదరపు మీటర్‌కు రూ.135 చెల్లించాలి. వ్యాపా ర, వాణిజ్య ప్రకటనలు, పెద్ద పెద్ద హోర్డింగులకు చదరపు మీటర్‌కు రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేయాల్సి ఉంది. సూళ్లూరుపేటలో రాజకీయ నాయకులు కొంతమందికి హోలీక్రాస్ సెంటర్ నుంచి చెం గాళమ్మ ఆలయం వరకు సందు లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ఆనవాయతీగా ఉంది.అయినా ఎవరూ ఒక్కపైసా చెల్లించిన దాఖలాల్లేవు. వ్యాపార, వాణిజ్యపరమైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకునేందుకు ఐదు ఏజెన్సీలు ఉన్నాయి.ఫ్లెక్సీలు, బోర్డులు సుమారు వంద వరకు ఉండగా, నిజా యతీగా వసూలు చేస్తే ఏడాదికి రూ.ఐదు లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వచ్చే అవకాశం ఉంది. అధికార పార్టీ నేతలకు సంబంధించిన ఫ్లెక్సీలనే ఎక్కువగా కడుతుండటంతో మున్సిపల్ పాలక వర్గం పట్టించుకోవడంలేదు.


తహసీల్దార్ కార్యాలయం వద్ద అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు